# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 2, ఏప్రిల్, 2023 16 పేజీలు


రోడ్డు ప్రమాదాలు జరుగకుండా

## పటిష్టమైన చర్యలు చేపట్టాలి

పద్మనగర్ బైపాస్‌లో జంక్షన్ నిర్మాణానికి కసరత్తు



మంత్రి గంగుల కమలాకర్

2లో..

### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 32

సహర్

ఉ॥ 04 : 45



ఎమ్మెల్సీ కవిత పర్యటనలో

# అపశృతి

నృత్యం చేస్తూ అస్వస్థతకు గురైన బిఆర్ఎస్ నాయకుడు బండారి నరేందర్ చికిత్స పొందుతూ మృతి



2లో..

బండారి నరేందర్ కుటుంబానికి అండగా ఉంటా : ఎమ్మెల్సీ కవిత

**సీనియర్ నాయకుడిని కోల్పోయాం**

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారు నరేంధర్ కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. మధ్యాహ్నం జగిత్యాల చేరుకున్న ఎమ్మెల్సీ కవిత జగిత్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన బండారు నరేందర్ ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ మనము ఒకటి అనుకుంటే దేవుడు ఒకటి చేసినట్లుగా ఆకస్మాత్తుగా గుండెపోటుతో బండారు నరేందర్ మృతి చాలా బాధాకరమని అన్నారు.

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ సమీపంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద శనివారం నృత్యం చేస్తూ గుండెపోటుతో మృతిచెందిన సంఘటన జగిత్యాలలో చోటుచేసుకుంది. బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు నృత్యాలు చేస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి నరేందర్‌ను హుటాహుటిన పట్టణంలో ఓ హస్పిటల్ తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

జీవో 58, 59 కింద భూ క్రమబద్ధీకరణకు ఏప్రిల్ 30 వరకు

## దరఖాస్తులను సమర్పించాలి



జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :

జీవో నెంబర్ 58, 59 ద్వారా అభ్యంతరం లేని అక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 30 వరకు మీ సేవా ద్వారా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58, 59 ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు 2014 జూన్ 02 కటాఫ్ తేదీ ఉండగా, దానిని 2020 జూన్ 02కు పొడగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 17వ తేదీన ఉత్తర్వుల సంఖ్య 29ని జారీ చేసి, నూతనంగా భూక్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేసుకునేందుకు ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 30 వరకు అవకాశం కల్పించిందని, మీ సేవ ద్వారా ఏప్రిల్ 30లోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## వంద శాతం బొగ్గు ఉత్పత్తి సాధించి రికార్డును సృష్టించిన ఆర్జీ 2



2లో...

ఉత్పత్తి వివరాలను వెల్లడించిన జిఎం ఎ.మనోహర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను వంద శాతం బొగ్గు ఉత్పత్తి సాధించి సింగరేణి ఆర్జీ 2 ఏరియా రికార్డు సృష్టించిందని జిఎం ఎ.మనోహర్ అన్నారు. శనివారం జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 85,00,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 85,08,524 టన్నుల బొగ్గు ఉత్పత్తిని తీసి 100శాతం సాధించిందని తెలిపారు. ఇప్పటి వరకు ఆర్జీ 2 డివిజన్ ఏర్పాటు అయిన నాటి నుంచి నేటి వరకు ఇదే రికార్డు బొగ్గు ఉత్పత్తని తెలిపారు.

## అనుమతులు లేని లే అవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దు



2లో...

అక్రమ లే అవుట్‌లు వేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

రిజిస్ట్రేషన్ల, రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

## భారీగా పెరిగిన పోస్ట్ ఆఫీస్ వడ్డీ రేట్లు



2లో...

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఆర్థిక రంగంలో వడ్డీ రేట్ల పెరుగుదల పరిణామాలు చిన్న పొదుపు దార్లకు మేలు చేకూర్చుతున్నాయని, భారీగా పెరిగిన పోస్ట్ ఆఫీస్ వడ్డీ రేట్లు పెద్దపల్లి పోస్టల్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మెల్సీ కవిత పర్యటనలో అపశృతి

**మొదటి పేజి తురువాయి..**

కాగా జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ బండారి రజని భర్త బండారి నరేంధర్ విషయం తెలుసుకున్న పలువురు టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు ఇంటికెళ్లి నివాళులర్పించిన ఎమ్మెల్సీ కవిత మంత్రి కొప్పుల ఈశ్వర్. జగిత్యాలలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా పట్టణంలోని కొత్త బస్టాండ్ తల్లి విగ్రహం వద్ద నృత్యాలు చేస్తుండగా ఆకస్మాత్తుగా గుండెపోటు వచ్చి బండారి నరేంధర్ మృతి చెందిన విషయం తెలిసిందే. పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని రద్దుచేసి చంద్ర నరేంధర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ముదురు నరేంధర్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్సీ కవిత భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భార్య రజిని ఓదార్చి కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యాన్ని నింపింది. అలాగే రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పి చైర్పర్సన్ దావ వసంతసురేష్, ఎంపిపిలు, జడ్పిటిసిలు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, మృతుడు నరేంధర్, భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## బండారి నరేంధర్ కుటుంబానికి అండగా ఉంటా : ఎమ్మెల్సీ కవిత

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

తన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటూ ఆదుకుంటామని పేర్కొన్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ కుటుంబం నుండి ఒక సీనియర్ నాయకుడు నరేంధర్ కోల్పోవడం బాధాకరమని తన కుటుంబాన్ని పార్టీ పరంగా ఆదుకొని అండగా ఉంటామని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ బండారు నరేంధర్ ఎంతో సౌమ్యుడని టిఆర్ఎస్ పార్టీలో తన కృషి పార్టీ అభివృద్ధి చేసిన పనులు చెప్పలేనివని తన కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్పర్సన్ దావ వసంతసురేష్, జగిత్యాల, కోరుట్ల, చొప్పదండి ఎమ్మెల్యేలు వైద్యులు సంజయ్‌కుమార్, విద్యాసాగర్‌రావు, రవిశంకర్, జిల్లాలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరుగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :**

కరీంనగర్‌లో రోడ్డు ప్రమాదాలు జరుగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధికారులను ఆదేశించారు. శనివారం పద్మనగర్ బైపాస్ వద్ద శుక్రవారం టిప్పర్ ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్‌తో కలిసి మంత్రి గంగుల కమలాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పద్మనగర్ బైపాస్ వద్ద టిప్పర్ ప్రమాదంలో ఉపాధ్యాయురాలు రజిత మృతి చెందడం బాధాకరమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పద్మనగర్ బైపాస్‌లో అవసరమైతే జంక్షన్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. జంక్షన్ నిర్మాణానికి విశాలమైన స్థలం ఉందని, మున్సిపల్ అధికారులు జంక్షన్ నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేయర్ సునిల్‌రావు, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, ఆర్.అండ్.బి. ఈఈ సాంబశివరావు, ఏఈ లక్ష్మణ్, మున్సిపల్ ఎస్ఈ నాగమల్లేశ్వర్ రావు, కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, బిఆర్ఎస్ నాయకులు చల్లా హరిశంకర్, గందె మహేష్, ఎడ్ల అశోక్, గడ్డం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# 'ఆరోగ్య మహిళ' ను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్, ఏప్రిల్01, ప్రభాతవార్త**

ప్రతి మహిళ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆరోగ్య మహిళ కార్యక్రమం పనితీరుపై సంబందిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద నిర్వహించే 8రకాల పరీక్షలను ముందుగా ప్రభుత్వ ఉద్యోగులందరికి నిర్వహించాలన్నారు. జిల్లాలో ఐదు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలైన గంగారం, అయోద్యపురంలోని ఆరోగ్య కేంద్రంలలో నిర్వహించిన టెస్టుల నమూనాలతో పాటు పేషంట్‌లను కూడా ఆర్‌బిఎస్‌కే వాహనాల ద్వారా ఇతర పరీక్షల కొరకు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలన్నారు. తొర్రూరు, దంతాలపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో సేకరించిన నమూనాలతో పాటు పేషంట్‌లను కూడా 102 వాహనాల ద్వారా జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తదుపరి టెస్టుల కొరకు తరలించాలన్నారు. కురవి ఆరోగ్యకేంద్రం జిల్లా కేంద్రానికి దగ్గర్లో ఉన్నందున సేకరించిన నమూనాలతోపాటు పేషంట్లను తరలించాలన్నారు. తెలంగాణ డయగ్నస్టిక్ హబ్ ద్వారా నమూనాల ఫలితాలను బట్టి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య మహిళ టెస్టులకు ప్రతి గురువారం, శుక్రవారాలను కేటాయించాలన్నారు. ప్రతి ప్రాథమిక వైద్యానికి కేంద్రం నుండి తప్పనిసరిగా వారంలో 8మందికి పరీక్షలు నిర్వహించాలని మొత్తంగా ఐదు కేంద్రాల నుండి 40మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేలా నోడల్ అధికారులను నియమించాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్‌రాజు, జిల్లా ఆసుపత్రుల పర్యవేక్షకులు శ్రీనివాస్, ఉపవైద్యాధికారులు అంబరీష, ఉమాగౌరీ, డాక్టర్ వైదేహి, కంప్యూటర్ ఆపరేటర్‌లు సావిత్రి, సౌమిత్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియంత పాలన కొనసాగిన్నాయి

## ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు

## దేశంలో రాష్ట్రంలో సామాన్యులకు దక్కని న్యాయం

## బిఆర్ఎస్ బిజెపి తిరిగి అశికారంలోకి వస్తే బతకలేం

## కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ మరళీధర్ రావు



**వరంగల్ ప్రభాతవార్త ఎఫ్రిల్ 01:**

రాష్ట్రంలో బిఆర్ఎస్ దేశంలో బిజెపి పార్టీలు నియంత పాలన కొనసాగిస్తున్నాయని సామాన్యులకు న్యాయం అందే పరిస్థితులు లేవని కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ మరళీధర్ రావు అన్నారు. శనివారం వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని 34వ డివిజన్‌లోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంటెస్టెడ్ కార్పోరేటర్ కరాటే ప్రభాకర్, చిట్టిమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శివనగర్, రైల్వేస్టేషన్, పుప్పాల గుట్ట, తదితర కాలనీల్లో హాత్‌సే హాత్ జోడో కొనసాంగింది. డివిన్ ప్రజలను కలుస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలనుసుకుంటూ డివిజల్లో పాద యాత్రను నడిపించారు. టిపిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో ప్రారంభించిన హత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా స్తానిక డివిజన్ నాయకులతో, కాలనీ వాసులతో ప్రజలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పాదయాత్రలో బాగంగా డివిజన్‌లో ప్రతి కాలనీలో స్థానిక నాయకులతో కార్యకర్తలతో అభిమానులతో కలిసి పర్యటించి డివిజన్ సమస్యలను ప్రజలనుండి అడిగి తెలుసుకుంటూ పాదయాత్రను కొనసాగించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ దేశంలో బిజెపి పార్టీలు తిరిగి అధికారంలోకి వస్తే సామాన్యులకు న్యాయం అందని ద్రాక్షగానే మిగిలి పోతుందని అన్నారు. మతం మత్తులో బిజెపి ఏక పక్ష రాజకీయ నిర్ణయాలతో అధికార దుర్వినియోగం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో దోచుకోవడం దాచుకోవడం తప్పా ప్రజలకు చేసింది ఏం లేదని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని దీవించి అంకాశం ఇవ్వాలని అన్నారు. 34వ డివిజన్లో మోరీలతో పాటు శానిటేషన్ అవస్థలు పడుతున్న కాలనీలే ఎక్కువ అని అన్నారు. తూర్పు నడిబొడ్డున ఉన్న 34వ డివిజన్‌లో రాత్రవేల రాకపోకల్లో అంధాకారమే అలుముకుంటుందని వీధి లైట్లు సరిగా లేక డ్రెనేజి వ్యవస్త సరిగా లేక డివిజన్ వాసులకు ఇబ్బందులు తప్పడం లేదని అన్నారు. తూర్పు ఉమ్మెల్యే అహంకారపు ధోరణికి ప్రజలే బుద్ధి చెబుతారని సామాన్యులకు వ్యాపార వాణిజ్య వర్గాలకు కాంగ్రెస్ హయాంలోనే సమన్యాయం దక్కుతుందని అన్నారు. నగరంలో ఏ ఒక్క డివిజన్‌లో సమస్యలు లేకుండా కనబడడం లేదని వచ్చే ఎన్నికల్లో కొండా దంపతులను గెలిపిస్తేనే తూర్పులో మలి దశ అభివృద్ధి నెలకొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్గొండ రమేశ్, మీసాల ప్రకాశ్, మడిపెల్లి కృష్ణ, కూచన రవిందర్, కత్తెరశాల శ్రీధర్, సంగీత్, ఉమ, అజీర, రమ, దేవి, శ్రీలత, అరుణ, సంతోష్, చందు, కొండా అభిమానులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని పరీక్షలకు సిద్దంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 42పరీక్షా కేంద్రాలు అలాగే ఫెయిల్ అయిన విద్యార్థులకోసం ఒక పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో జనగామ నియోజకవర్గపరిధిలో 16కేంద్రాలు, పాలకుర్తి పరిధిలో 9కేంద్రాలు, ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలో 17కేంద్రాలు ఉన్నాయన్నారు. ఈ కేంద్రాలలో మొత్తం 6748మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఇందులో 3263మంది బాలురు, 3485మంది బాలికలు ఉన్నారు.

**పరీక్ష తేదీలు.. సమయం..:**

ఈనెల 3వ తేదీనుంచి 13వ తేదీ వరకు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్ష ఉంటుందని, ఐతే కంపోసిట్ కోర్సులు పరీక్షల సమయం పార్ట్ 1 ఉదయం 9.30గంటలనుంచి 11.30గంటలవరకు ఇందులోచివరి 30నిముషాలు పార్ట్-బి రాయాల్సి ఉంటుందని, అలాగే 11.30గంటల నుంచి 11.50గంటల వరకు పార్ట్1 సమాధాన పత్రాలు విద్యార్థులనుంచి తీసుకుని పార్ట్ 2 ప్రశ్నపత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. పార్ట్ 2పేపర్ 11.50గంటల నుంచి 12.50గంల వరకు రాయవలసి ఉంటుందని, అలాగే 10వ తేదీన జరిగే సైన్స్ పరీక్ష ఉదయం 9.30గంటల నుంచి 11వరకు భౌతికరసాయన శాస్త్రం పరీక్ష ( ఇందులో చివరి 15నిముషాలు పార్ట్‌బి) రాయాలన్నారు. అలాగే 11గంటలనుంచి 11.20గంటల వరకు పార్ట్1 సమాధాన పత్రాలు విద్యార్థుల నుంచి తీసుకుని పార్ట్2 ప్రశ్నపత్రం ఇవ్వడం జరుగుతుందని, అలాగే 11.20నుంచి 12.50వరకు జీవశాస్త్రం పరీక్ష పత్రం ఇందులో చివరి 15నిముషాలు పార్ట్‌బి రాయల్సి ఉంటుందని తెలిపారు.

**పరీక్ష సిబ్బంది నియామకం..:**

42కేంద్రాలలోజరిగే ఈ పరీక్షలకు 42మంది చీఫ్‌సూపరింటెండెంట్, 43మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 42మంది సిట్టింగ్‌స్క్వాడ్, ఇద్దరు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 384మంది ఇన్విజిలేటర్లు, 84మంది అటెండర్లు, 84మంది వాటర్‌మెన్‌లు ప్రతీ పరీక్ష కేంద్రంలో వైద్యసిబ్బందిని నియమించినట్లు తెలిపారు.

**జిరాక్స్ కేంద్రాల మూసివేత..:**

పరీక్ష జరిగే సమయంలో కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరీక్షకేంద్రంలో మొబైల్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించకూడదని సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు.

**పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు..:**

పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, 144సెక్షన్ విధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థిని విద్యార్థులకు ఒకగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకునేలా టీఎస్‌ఆర్‌టీసీ ద్వారా ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్‌టీసీ అధికారులను ఆదేశించామన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే డయల్ యువర్ ఎమ్మెల్యే

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం నియోజక వర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమే డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీ కోసం మీ ఎమ్మెల్యే, డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోజు 18 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తన దృష్టికి వచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కమీషనర్ సుమన్ రావుతోపాటు మున్సిపల్ కార్పొరేషన్, సింగరేణికి చెందిన ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.



**నివేశన స్థలాలకు ప్రజలను హక్కుదారులుగా చేస్తున్నాం...**

ఉద్యోగ, ఉపాధి నిమిత్తం రామగుండంకు వచ్చి ఏళ్లకేళ్లుగా నివసిస్తున్న పేద కుటుంబాలకు వారి నివేశన స్థలాలకు వారినే హక్కుదారులుగా చేయడం కోసం తాను కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీవో నెంబర్ 76 ప్రకారం ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి, నాయకులు పిటి.స్వామి, తోడేటి శంకర్ గౌడ్, నారాయణదాసు మారుతి, చెరుకు బుచ్చిరెడ్డి తదితరులున్నారు.

**కార్యకర్తల కుటుంబాలకు ఇన్సూరెన్స్ చెక్కుల అందజేత**

ప్రమాదవశాత్తు మరణించిన ఇద్దరు టీఆర్ఎస్ కార్యకర్తలకు రెండు లక్షల రూపాయల చొప్పున మంజూరైన ఇన్సూరెన్స్ చెక్కులను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శనివారం ఎస్పి గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా



మృతుల కుటుంబాలకు అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలాగా సిఎం కెసిఆర్ కాపాడుతున్నారని అన్నారు.

## నేరాలు-దారుణాలు

### విద్యార్థినీలకు ఆత్మరక్షణ విద్య అవసరం

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



విద్యార్థినీలకు, మహిళలకు ఆత్మరక్షణ విద్య అవసరం అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీ 17వ డివిజన్ సంతోష్ నగర్‌లోని కెజిబివి పాఠశాలలో శనివారం కరాటే మార్షల్ ఆర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బహుమతులు అందజేశారు. మహిళలు, విద్యార్థినీల రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం, పోలీసు శాఖ అన్ని రకాల చర్యలను తీసుకుంటుందని, అయినప్పటికీ వారు తమను తాము రక్షించుకోవడం కోసం సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ పొందాల్సిన అవసరం ఉందని అన్నారు. సెల్ఫ్ డిఫెన్స్‌లో శిక్షణ పొందడం ద్వారా శారీరకంగా, మానసికంగా విద్యార్థినీలు ధృఢంగా ఉంటారని తెలిపారు. జీవితంలో విద్యార్థి దశ కీలకమైందని, కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కెజిబివి స్పెషల్ ఆఫీసర్ స్వరూప, తెలంగాణ కరాటే అకాడమీ ట్రెజరర్ మల్యాల రామస్వామి, 18వ డివిజన్ కార్పొరేటర్ బాదె అంజలీ దేవి, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు మేడి సదయ్య, నాయకులు అయిలి శ్రీనివాస్, జక్కుల దామోదర్, కొంగర రవీందర్, పాశం శ్రీనివాస్ యాదవ్, గుడెల్లి రాంచందర్, పులి రాకేష్, దాసరి బాలరాజ్ తదితరులున్నారు.

# చీకటి ఒప్పందాల రాజకీయాలు

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, మండల ఇంచార్జీ ఎం.రోహిత్‌రావు**

మానకొండూర్, ప్రభాతవార్త :

బిఆర్ఎస్ మంత్రి గంగుల కమలాకర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చీకటి ఒప్పంద రాజకీయాలు చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మండల ఇంచార్జీ ఎం.రోహిత్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని లక్ష్మీవిలాస్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ఏం నేరం చేశారని, నరేంద్రమోడీ ప్రభుత్వం అనర్హ వేటు వేసి శిక్ష వేయడం సిగ్గుచేటు అన్నారు. 2019 కర్ణాటక ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా నరేంద్రమోడీ, బీజేపీలో కొందరు దొంగలు అని రాహుల్‌గాంధీ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తే నేడు ఆయన మాటలను రెండేళ్ల అనంతరం న్యాయవ్యవస్థ నేడు శిక్ష విధించడం ఏంటన్నారు. న్యాయ వ్యవస్థపై నమ్మకంతో లీగల్‌గా, రాజకీయంగా పోరాటం చేస్తామని అన్నారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ గ్రానైట్ పరిశ్రమలపై ఆరోపణ




చేసి నేడు ఒప్పందాలను కుదుర్చు కున్నారు కాబట్టే ఆరోపించడం లేదన్నారు. ఎంపీ బండి సంజయ్ పుస్తెలతాడు అమ్ముకొని రాజకీయ్యాల్లోకి వచ్చానన్న ఆయనకు నేడు విలాస్ ఎక్కడివని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా గంగుల, ఎంపీ బండి సంజయ్ ఒప్పందంతోనే కరీంనగర్, సిరిసిల్లలో నుండి బీజేపీకి అధిక మెజారిటీ ఓట్లు వచ్చాయన్నారు. మంత్రి గంగుల కమలాకర్ ఇంట్లో జరిగిన ఈడీ సోదాలపై గోప్యంగా ఎందుకు ఉంచారో ప్రజలకు చెప్పాలన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రాహుల్‌గాంధీ చేపట్టి భారత్ జోడో పాతయాత్రలో బీజేపీలో వణుకుడు పుట్టిందని, రాహుల్ గాంధీపై కుట్రపన్ని శిక్ష విధిం చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకలో అధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించనున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో బీజేపీకి ప్రజలు బుద్ధి చెప్పనున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తర్లపల్లి సంపత్‌గౌడ్, ఎంపీటీసీ చలిగంటి సంపత్, గట్టు శ్రీధర్, సాయిరి దేవన్న, రామిడి తిరుపతి, వరాల చారి, కొత్త శంకర్, బాకారా శ్రీనివాస్, తిరుమల్‌రెడ్డి, మల్లికార్జున్, కనకం అశోక్, గంగంటి సంపత్, మర్రి ఒడెలు, కొమురన్న, చలిగంటి ఒదెలు, నాగిరెడ్డి, కొండ్ర సురేష్, ఆంజనేయులు, సత్తిరెడ్డి, కనకయ్య, పాల్గొన్నారు.

### ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గాజుల రామన్న**

మానకొండూర్, ప్రభాతవార్త :



ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గాజుల రామన్న డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాధనకై చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఈనెల 4,5 రెండు రోజులపాటు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు.ఎస్సీ వర్గీకరణ సాధనకై చేస్తున్న పోరాటంలో నాయకులు కార్యకర్తలు మేధావులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈనంతరం చలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి అంబాల మదనయ్య మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు ఎలకపల్లి పోలు, నాయకులు రాజయ్య, ఐలయ్య, లచ్చవ్వ, సారయ్య, మల్లయ్య, స్వరూప, కనకవ్వ, కొమురయ్య, సమ్మక్క, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాల్లో బలగం సినిమా ప్రదర్శనకు విశేష స్పందన

**పోటాపోటీగా ప్రజాప్రతి నిధుల ఆసక్తి, ఏర్పాట్లలో బిజీ బిజీ**

చిగురుమామిడి, ప్రభాతవార్త

తెలంగాణ యాస, కట్టు, బొట్టు, పల్లెల్లో కనిపించే సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, మానవ వరసలు, రక్త సంబంధాలు, సగటు మనుషుల జీవన విధానం, గ్రామాల్లో కనిపించే చేతి వృత్తులు, దేవుడు, దెయ్యం అంటు నమ్మే నమ్మకాలు వంటి అంశాలను కళ్ళకు కట్టినట్లుగా చూపించిన బలగం సినిమాను చూడటానికి ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. అన్న చెల్లెల్లు, అన్నదమ్ములు, తండ్రీ కొడుకుల ప్రేమల్ని చూపించడంలో డైరెక్టర్



చేసిన కృషిని అభినందిస్తున్నారు. అయితే ఇంతటి ఘన విజయం సాధించిన బలగం సినిమా ప్రదర్శనను గ్రామాల్లో ప్రజలకు ఉచితంగా చూపించటానికి ప్రజాప్రతినిధులు పోటీలు పడుతున్నారు. ఇందులో భాగంగా శనివారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా వద్ద ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, సర్వాయి పాపన్న విగ్రహం చౌరస్తా వద్ద జడ్పీటీసీ గీకురు రవీందర్ ఆధ్వర్యంలో బలగం సినిమాను గ్రామస్థుల కోసం ఉచిత ప్రదర్శనను ఏర్పాటు చేయించారు. సినిమాను చూడటానికి వందల సంఖ్యలో హాజరైన గ్రామస్థులు ఆసక్తిగా తిలకించారు. సినిమాలోని సన్నివేశాలను చూసి కన్నీరు పెట్టారు. ప్రస్తుత సమాజంలో ప్రతి మనిషి తన నిజ జీవితంలో జరిగే, ఎదుర్కొంటున్న సన్నివేశాలనే ఇతి వృత్తంగా మలిచిన బలగం సినిమాను నిర్మించిన డైరెక్టర్‌ను, సినిమా చూసిన ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు. ఇంత మంచి సినిమా ప్రదర్శన ఏర్పాటు చేయించిన చిగురుమామిడి మండల ప్రజాప్రతినిధులైన ఎంపిపి, జడ్పీటీసీని గ్రామస్థులు అభినందిస్తున్నారు. కొండాపూర్ గ్రామంలో సర్పంచ్ పెద్దపల్లి భవాని-అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున బలగం సినిమా ప్రదర్శన ఏర్పాటుచేస్తున్నట్లు సమాచారం.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**-- మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్**

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*



ఈనెల 3 నుండి 13 వరకు జరిగే పదవ తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుంచి 12.30 వరకు నిర్వహించబడునని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జమ్మికుంట మండలంలో జడ్పిహెచ్ఎస్ బాలురు, జమ్మికుంట ఉన్నత పాఠశాల బాలికలు, విద్యారణ్య ఆవాస విద్యాలయం, స్వామి వివేకానంద ఉన్నత పాఠశాల మొత్తం 6 సెంటర్లలో 949 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా పరీక్ష కేంద్రాలకు సంబంధించిన చీఫ్ సూపరిండెంట్లు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్ ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడునని తెలిపారు. మొత్తం 43 మంది ఇన్విజిలేటర్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులందరూ పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందుగా సంబంధించిన పరీక్ష కేంద్రాలలో హాజరు కావాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు చీఫ్ సూపరిండెంట్లుగా సదానందం, సుధాకర్, రాజమల్లు, రమణా రెడ్డి, సమ్మయ్య, కాత్యాయని, బాబు, మహేష్, జయప్రకాష్, పద్మ, శ్యాంసుందర్ రెడ్డి, వేణు వ్యవహరిస్తున్నారని తెలిపారు.

## నేడు యైటింక్లయిన్‌కాలనీలో బస్తీ బాట-పల్లె బాట

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



నేడు యైటింక్లయిన్‌కాలనీలో బస్తీ బాట-పల్లె బాట కార్యక్రమాన్ని తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ తెలిపారు. శనివారం యైటింక్లయిన్‌కాలనీలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ యాత్ర ద్వారా ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్థానిక ప్రజల సమస్యలు, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరచడంలో విఫలం అయ్యారని అన్నారు. గతంలో అదికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రస్తుత పాలక ప్రభుత్వాలు బిజెపి, బిఆర్ఎస్‌లో పాలనలో పూర్తిగా విఫలం అయ్యాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయం ఈ ప్రాంతానికి అవసరమని అన్నారు. రామగుండం అభివృద్ధి జరుగాలన్న, ఇక్కడి ప్రజలకు సంక్షేమం అందాలన్న తనతోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో తనను రామగుండం అభ్యర్థిగా ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. యాత్ర ద్వారా తన దృష్టి వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని, పరిష్కరించని పక్షంలో టిఎల్‌పి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు

## పార్లమెంట్ నుండి బహిష్కరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**-- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల సుజీత్ కుమార్**

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*



నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా రాహుల్ గాంధీ ని పార్లమెంట్ నుండి బహిష్కరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల సుజీత్ కుమార్ అన్నారు. శనివారం తిమ్మాపూర్ మండలం కేంద్రంలోని తాపాల లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... దాదాపు తొమ్మిదేళ్ళ బిజెపి పాలనలో అటు న్యాయవ్యవస్థ, ఇటు పార్లమెంట్ వ్యవస్థ ఈ రెండు వ్యవస్థలను వాళ్ళ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ విధానాలను పక్కనపెట్టి ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని సమానత్వాన్ని, స్వేచ్ఛను రాహుల్ గాంధీ ని కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని అణిచివేసైనా సరే ఆదానిని కాపాడాలనే లక్ష్యంతో మోడీ బిజెపి సర్వ ప్రయత్నాలు చేస్తుందని ఎద్దేవా చేశారు. ఆదాని వ్యవహారాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రశ్నించిన ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ప్రసంగాన్ని, గుజరాత్ సిఎంగా ఉన్న నాటి నుండి నరేంద్ర మోడీకి, ఆదానికి మధ్య ఉన్న సాన్నిహిత్యాన్ని ఆర్థిక, వ్యాపార వాణిజ్య సంబంధాలను ఆధారాలతో సహ ఫోటో క్లిప్పింగ్‌లు, వీడియో క్లిప్పిగ్ లతో సహ బయటపెట్టిన రాహుల్ గాంధీ ప్రసంగాన్ని పార్లమెంట్ రికార్డుల్లో లేకుండా చేశారని అన్నారు. అనంతరం సూరత్ కోర్టులో స్టే విధించబడి ఉన్న కేసును 24 గంటల్లో రీ ఓపెన్ చేసి రాహుల్ గాంధీ కి శిక్షపడే విధంగా చేశారనే సంగతి దేశ ప్రజలందరికి తెలుసునని అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలచేత ఎన్నుకోబడిన పార్లమెంట్ సభ్యునిగా రాహుల్ గాంధీని దేశంలో జరుగుతున్న అవినీతిని అన్యాయాన్ని ప్రశ్నించినందుకు జైలుకు పంపి వారిని ప్రజలకు దూరం చేయాలని అనుకూంటే భారత దేశ ప్రజల కోసం వారి సంక్షేమం కోసం ఈ దేశ రక్షణ కోసం పార్లమెంట్ లోపల ఉన్న పార్లమెంట్ నుండి నన్ను బహిష్కరించినా ప్రశ్నిస్తూనే ఉంటానని, అవసరమైతే జైలుకు వెళ్ళడానికైనా సిద్ధమేనని రాహుల్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ఎల్కపల్లి సంపత్, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్, ఎంపిటిసి బండారి రమేష్, నాయకులు గోపు మల్లారెడ్డి, గవ్వ రవీందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, కమలాకర్, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, నరేందర్ రెడ్డి, మహ్మద్ పాషా, లింగం కుమార్, శ్రీనివాస్, కిరణ్, మధు, నోముల అనిల్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఏసిపి పై మంత్రి, కలెక్టర్, సిపి లకు ఫిర్యాదు చేసిన జర్నలిస్టులు

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*



గత నెల 30న ఇల్లందకుంట దేవస్థానంలో జరిగిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణానికి వార్త కవరేజీకి కోసం వెళ్ళిన జర్నలిస్టుల పట్ల దురుసుగా ప్రవర్తించిన హుజురాబాద్ ఏసిపి కోట్ల వెంకట రెడ్డి జర్నలిస్ట్‌ల పట్ల ప్రవర్తించిన తీరుపై మండిపడ్డ జర్నలిస్టులు పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కు, కరీంనగర్ సిపి ఎల్ సుబ్బారాయుడికి, కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ కి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిల పనిచేస్తూ ప్రజాక్షేమం కోసం పాటుపడుతున్న జర్నలిస్టులను హుజురాబాద్ ఏసిపి కోట్ల వెంకట్ రెడ్డి కించపరుస్తూ దేవాదాయ శాఖ వారు జారీ చేసిన పాసులను చింపి వేస్తూ ఈ పాసుల పైన తన సంతకం లేదని, పాసులను తీసుకుని చింపి మొహం పై విసిరేసి అవమానించిన ఏసిపి, మీడియా కవరేజ్ లేదు, ఏమి లేదు అన్న వీడియోలు, ఫోటోలు గ్రూపులో సెండ్ చేస్తాం అవసరమైతే కళ్యాణానికి సంబంధించిన వార్త కూడా టైప్ చేసి పంపిస్తామని ఆవేశంలో ఊగుతూ తన సిబ్బందితో మీడియా ప్రతినిధులను నెట్టివేసి దురుసుగా ప్రవర్తించిన ఏసిపి పై చర్య తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కడిపికొండ కొండల్ రెడ్డి, నేదురు సమ్మయ్య, గంగారపు రఘుబాబు, శ్రీనివాస్, శ్రీరాములు, రవీందర్, రామంచ రాజేందర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మహానీయుల జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తాం

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



ఏప్రిల్ మాసంలో మహానీయుల జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తామని సికాసం ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గా ప్రసాద్, సింగరేణి ఎస్సీ, ఎస్టీ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అడకాపురం చంద్రమౌళి అన్నారు. ఈ మాసంలో మహానీయుల జయంతి కార్యక్రమాలను నిర్వహించేందుకు యైటింక్లయిన్‌కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద 1 నుంచి 14 వరకు బాబు జగ్జీవన్ రావు జయంతి, మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు, మహాకవి పోతన కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి, యైటింక్లయిన్‌కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి శనివారం పాలాభిషేకం చేస్తూ పూలమాలలు అలంకరించి మొదటి రోజు కార్యక్రమాన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ ఆకునూరి బాల అంకూస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ మహానీయుల ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇరువురాల కిష్టయ్య, బి.సదానందం, బి.శంకర్, గొట్టె శ్రీనివాస్, ఇస్రామిల్, ఉదయ్, ఆశయ్య, జి.రవి, మోహన్ తదితరులున్నారు.

## మోడీ, కెసిఆర్ పాలనలో అరిగోస పడుతున్న ప్రజలు

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



మోడీ, కెసిఆర్ పాలనలో ప్రజలు అరిగోస పడుతున్నారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 49వ డివిజన్ కార్పొరేటర్ సనా ఫక్రొద్దీన్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో యాత్ర జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ, కాంగ్రెస్ గతంలో చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏక కాలంలో 2లక్షల రూపాయల రుణాన్ని రైతులకు మాఫీ చేయడం జరుగుతుందని, ఆడబిడ్డలకు గ్యాస్ సిలిండర్‌ను 500 రూపాయలకే అందించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇంటికి 5లక్షల సహాయం అందించడం జరుగుతుందని, ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే కనీస పెన్షన్ 5వేల రూపాయలు అందించడం జరుగుతుందని, మొదటి ఏడాది 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుందని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కారు ప్రశ్నించే గొంతులను అణిచివేస్తుందని, రానున్న రోజుల్లో బిజెపి సర్కారుకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు ప్రభుత్వం సాయం అందించాలి

ధర్మపురి, ప్రభాతవార్త :

సమాజంలో జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో చాలా కుటుంబాలు ఉన్నాయని, మరణించిన జర్నలిస్టుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, అట్టి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ) జాతీయ కౌన్సిల్ సభ్యులు జె.సురేందర్ కుమార్ కోరారు. మరణించిన జర్నలిస్టు కుటుంబాలను సహకరించే ఉద్దేశంతో స్థానిక ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు శనివారం వీధుల్లో తిరుగుతూ విరాళాలు సేకరించారు. స్థానిక లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుండి నంది విగ్రహం వరకు వెళ్తూ స్థానికుల నుండి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సురేంద్రకుమార్ మాట్లాడుతూ ఇంతకుముందు జర్నలిస్టులు ఏదైనా కారణంతో



మరణిస్తే, మరణించిన జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం తరపున, ప్రెస్ అకాడమీ తరపున రూ.లక్ష ఆర్థికసాయం అందేదని, అలాగే రూ.3 వేలు పెన్షన్ సైతం అందించేవారని పేర్కొన్నారు. సుమారు 14 నెలల నుండి ప్రెస్ అకాడమీ తరపున మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు ఏవిధమైన సహకారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సహకారం కోసం ప్రెస్ అకాడమీకి దరఖాస్తులు అందించినప్పటికీ ఎలాంటి సహకారం లభించడం లేదని పేర్కొ న్నారు. ఇలాంటి కుటుం బాలకు ప్రభుత్వం సహకరించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మధు మహదేవ్, కార్యదర్శి బొడ్డు కిషన్, సీనియర్ పాత్రికేయులు సంగనభట్ల రామకిష్టయ్య, సోమిశెట్టి మురళి, కోరుట్ల శ్రీరాములు, స్తంభంకాడి అశోక్, ఒజ్జల రమేష్, శ్రీనివాస్, రవీందర్, సంతోష్, పెద్దన్న, సుధీర్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు ఆరెస్ట్


మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా బిజెపి నాయకులను మెట్‌పల్లి పోలీసులు శనివారం ముందస్తు ఆరెస్ట్ చేసి మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పర్యటించినప్పుడల్లా ఇలా తమను ఆరెస్ట్ చేయడం సిగ్గుచేటని, అప్రజాస్వామికమని తెలిపారు. ప్రశ్నించే గొంతును ఎవరూ ఆపలేరని ప్రజలకు బిఆర్ఎస్ చేస్తున్న మోసాలను గుర్తిస్తున్నారాని రాబోయే రోజుల్లో ప్రజలు బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెబుతారాని తెలిపారు. ఆరెస్ట్ అయిన వారిలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, బిజెవైఎం రాష్ట్ర నాయకుడు దొనికెల నవీన్, జిల్లా ఉపాధ్యక్షుడు సుంకెట విజయ్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, తదితరులున్నారు.

## వ్యవసాయంలో డ్రోన్ల వాడకంపై వెల్లుల్లలో అవగాహన

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని వెల్లుల్ల గ్రామంలో వ్యవసాయంలో డ్రోన్ల వాడకంపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి షాహిద్ ఆలీ నువ్వు పంటపై డ్రోన్ల ఉపయోగం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. డ్రోన్ల వినియోగం సిఫారసు ప్రకారం చేసినచో అధిక లాభాలను పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రజినికాంత్, ఓం ప్రకాష్, తదితరులున్నారు.

## సిసి కెమెరాలు ప్రారంభించిన ఎస్ఐ ఏ. మహేందర్, సర్పంచ్ సరిత రవి కుమార్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో శనివారం సిసి కెమెరాలను ఎస్ఐ ఏ. మహేందర్, సర్పంచ్ సరిత రవి కుమార్ ప్రారం భించారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ మహేందర్ మాటా ్లడుతూ... గ్రామంలో సిసి కెమెరా ద్వారా గ్రామంలో ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగిన లేదా కొత్త వ్యక్తులు గ్రామంలోకి ప్రవేశించిన అదే విధంగా గ్రామంలో ఘర్షణలు జరిగిన వీటి ద్వారా రికార్డు అయితది, తద్వారా గుర్తించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే చట్టం పై గ్రామ సభ ద్వారా ప్రజలకు అవగాహన నిర్వహించారు. ప్రజలకు తెలిపే ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే గ్రామంలో ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే 100 నెంబర్ కు లేదా డైరెక్ట్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేల్పుల సరోజన ఐలయ్య యాదవ్, వార్డు సభ్యులు యాదగిరి స్వామి, వేల్పుల కుమారస్వామి, యాదగిరి, రంజీత్, అది శ్రీలత, వేల్పుల వనిత, తాడనేన శ్రీలత, తదితర నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రంగారావుపేటలో చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని రంగారావుపేట గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర ్భంగా సూపర్‌వైజర్ హైమది బేగం మాట్లాడుతూ చిరుధాన్యాల వల్ల కలిగే ప్రయోజనాలు, వాటిని రోజువారి ఆహారంలో తీసుకునే పద్ధతుల గురించి వివరించారు. ఈ కార ్యక్రమంలో సర్పంచ్, అంగన్‌వాడీ టీచర్ కోలు సుమలత, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, ఎఎన్ఎంలు, గర్భిణిలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని పోలీసులు గృహ నిర్భంధనం చేయడం అప్రజాస్వామికం

### -కాంగ్రెస్ అధికార ప్రతినిధి కంతి హరికుమార్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డిని జగిత్యాల జిల్లా పోలీసులు గృహ నిర్భంధనం చేయడం అప్రజాస్వామికమని మెట్‌పల్లి కాంగ్రెస్ అధికార ప్రతినిధి కంతి హరికుమార్ తెలిపారు. శనివారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని పోలీసులు నిర్భంధించడాన్ని ఖండిస్తూ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హరికుమార్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులు జగిత్యాల పట్టణంలో పర్యటించిన ప్రతిసారి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని ఆరెస్ట్ చేయడం పరిపాటిగా మారిందని, జగిత్యాల పట్టణంలో మసక బారిన బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టను ఇనుమడింప చేసుకోవడానికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని గృహ నిర్భందం చేశారాని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీ అవలంబిస్తున్న ఇలాంటి చౌకబారు రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారాని వారే బిఆర్ఎస్‌కి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి రజాక్, పల్లికొండ ప్రవీణ్, తోట భీమన్న, షరీఫ్, కొమ్ముల రాజరెడ్డి, సమీర్, రాజేశ్వర్, తదితరులున్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఫ్రెండ్స్ వేల్ఫేర్ ట్రస్ట్ అండ

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సూర అంజి, సార్థ గంగాధర్‌లు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వారిని శనివారం పరామర్శించి 25కెజిల బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్‌గౌడ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రుద్ర రా ంప్రసాద్, మురళి, రఘువంశీ, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గుండంపల్లి గ్రామంలో పోషన్ పక్వాడ్

మల్లాపూర్ - ప్రభాతవార్త :




మండలంలోని గుండంపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ ఆవరణలో అంగన్‌వాడీ టీచర్స్ పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ భారతి మాట్లాడుతూ గర్భిణి స్త్రీలు, బాలింతలు తీసుకునే ఆహారం సమతుల్యత పాటించాలని చిరుధాన్యాలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఉదయం టీకి బదులుగా రాగిజావా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రసాన, మూడు సం.లు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనరేకుల మల్లు సంతోష్ యాదవ్, ఉప సర్పంచ్ కోమటిరెడ్డి వేణు, ఎంపిటిసి మామిడి మంజుల లక్ష్మారెడ్డి, పంచాయితీ కార్యదర్శి నారాయణ, ఎఎన్ఎంలు, ఆశాలు, ఐకెపిలు, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంఘ నూతన కార్యవర్గం ప్రమాణీ స్వీకారం

### -ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని మార్కండేయ మందిరంలో మెట్‌పల్లి పట్టణ పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖాదీ గ్రామోద్యోగ్ చైర్మెన్, టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించి నియమక పత్రాలను అందజేశారు. కాగా పద్మశాలి సేవా సంఘం పట్టణ అధ్యక్షుడిగా ద్యావనపల్లి రాజరాం, ఉపాధ్యక్షులుగా సంకు ఆనంద్, అన్నం నాగరాజు, గుంటుక గౌతమ్, ప్రధాన కార్యదర్శిగా భీమనాతి సత్యం, కోశాధికారిగా బేతు భాస్కర్‌లు, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పద ్మశాలి సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సంఘ అభివృద్ధికి ఏలాంటి సహకారం కావాలన్న తనకు తెలియజేయాలని తన వంతు సహకారం అందజేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావును నూతన కార్యవర్గం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం సభ్యులు, కులా బాంధవులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పఖ్వాడ కార్యక్రమం

జగిత్యాల,ప్రభాతవార్త :

ఐసిడియస్ ప్రాజెక్టు జగిత్యాల పరిధిలోని జగిత్యాల అర్బన్,రూరల్ మండలాలలోని అన్ని అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పఖ్వాడ కార్యక్రమం లోని 6 నెలల నుండి 3 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ పిల్లలకు స్వస్త బాలక్ స్పర్ధ ఎత్తుకు దగిన బరువులు, వయస్సుకు తగిన ఎత్తులు,పిల్లలందరి పెరుగుదలపై పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహార స్థితిని పరీక్షించి పోటీలు నిర్వ హించడం జరిగిందని ఎం.వీరలక్ష్మి సిడిపివో తెలిపారు. ఆరోగ్యవంతమైన పిల్లల పోటీలలో గెలుపొందిన పిల్లలకు ప్రథమ,ద్వితీయ,తృతీయ సర్టిఫికేట్స్, బహుమతులు జగిత్యాల రూరల్, అర్బన్



ఎంపిడివో రాజేశ్వరి,శైలజరాణి పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో రక్తహీనత,ఐరన్,విటమిన్-సి లోపం ఏర్పడకుండా ఉండుటకు గాను తీసుకో వాల్సిన ఆహారం,మిల్లెట్స్ గురించి పోషణ్ పంచాయ తీని, న్యూట్రీగార్డెన్ ఏర్పాటు చేసుకో వాలని, అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలందరి పెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంగ న్వాడీ టీచర్లకు,పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్వైజర్లు జి.జానకి, ఎస్.స్వరూపరాణి, ఎల్.రాణి, పోషణ్ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ మధు,బ్లాక్ కో ఆర్డినేటర్ ఎం.శ్రీధర్,అంగన్వాడీ టీచర్లు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొత్తపేట గ్రామంలో ఘనంగా చిరుతల రామాయణ నాటక ప్రదర్శన

ఎండపల్లి,ప్రభాతవార్త :

ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో చిరుతల రామాయణం కార్యక్రమం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.శనివారం తెల్లవారు



జామున ముగించారు.ఇట్టి కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ రామడుగు రాజేష్ (అడ్వకేట్) ,గ్రామ సర్పంచ్ కొమ్ము రాంబాబు,హనుమాన్ కళాబృందం కొత్తపేట ఆధ్వర్యంలో నిర్వహించబడింది.వ్యక్తి చిరుతల రామాయణానికి భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## జగిత్యాలలో తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలపై వెలిసిన ఫ్లెక్సీలు

### సిఎం మాట ఇస్తే తల నరుక్కుంటాడు

### కానీ ఇచ్చిన మాట తప్పాడంటూ వెలిసిన ఫ్లెక్సీలు


జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని ప్రాంతాలలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫ్లెక్సీలు జరిగాయి.100 రోజుల్లో షుగర్ ఫ్యాక్టరీని తిరిపిస్తానన్న హామీ అమలయ్యేదెన్నడూ...? ఇల్లులేని నిరుపేదలకు ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఎక్కడ అని ప్రశ్నిస్తున్న మహిళలు.నిరుద్యోగులకు ఇస్తానన్న నెలకు 3016 రూపాయలు ఎక్కడ..? కనీసం ఎంతమందికి ఇవ్వాలన్నా లెక్కలైనా ప్రభుత్వం దగ్గర ఉన్నాయా.? ఓవైపు టిఎస్పీఎస్సీ నిర్వాకంతో ఉద్యోగాలు రాక,మరోవైపు ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిరుద్యోగ భృతి అందక ఇబ్బంది పడుతున్న యువకులు.రూ.500 కోట్లతో ఏర్పాటు చేస్తానన్న ఎన్నారై సెల్ ఎక్కడా..? అన్ని ప్రశ్నిస్తున్న గల్ఫ్ కార్మికులు.లక్ష రూపాయల రుణమాఫీ,ఉచిత ఎరువుల పంపిణీ అమలయ్యేదెప్పుడు అంటున్న రైతులు దళితులకు మూడు ఎకరాల భూమి,దళిత బంధు హామీ ఏమైంది అని ప్రశ్నిస్తున్న దళిత సోదరులు.

## హనుమాన్ దీక్షాపరులకు అన్నదానం (భిక్ష)

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ధరూర్ క్యాంపులోని అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణలో హనుమాన్ దీక్షాపరులకు అన్నదానం (భిక్ష) కార్యక్రమం నిర్వ హించారు.బిక్ష అనంతరం దీక్షా పరులకు పండ్లు పంపిణీ చేశారు. లోకాకళ్యాణార్థం స్వాములు స్వీకరించే హనుమాన్ దీక్షాలతో కొండగట్టు ఆంజనేయస్వామి కృప,కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవ ట్రస్ట్ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలంలో ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టులోని కొడిమ్యాల సెక్టార్లోని బొల్లం చెరువు అంగన్వాడీ కేంద్రంలో చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం,స్వస్థ్య బాలక్ స్పర్ధ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ రోజువారిగా చిరుధాన్యాలు తీసుకున్నట్లయితే సంపూర్ణ ఆరోగ్యంతో ఉండే షుగర్లకు బిపిలకు గురికాకుండా ఉండవచ్చు అని తెలియజేయడం జరిగింది.ప్రైమరీ స్కూల్ హెచ్ఎం రాజేశం చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరిస్తూ రక్తహీనత నుంచి కాపాడుకోవాలంటే చిరుధాన్యాలను తీసుకోవాలని అన్నారు.సెంటర్ వారీగా ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలను రెండు గ్రూపులుగా చేసి పిల్లల్లో మంచి బరువుతో అన్ని టీకాలు పొంది ఆరోగ్యవంతమైన పిల్లలను సెలెక్ట్ చేసి పోషణ పక్షం సర్టిఫికేట్‌ను అందించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించడం జరిగింది.బొల్లం చెరువు అంగన్వాడీ పరిధిలోని బైరి చింటూ ఉత్తం హన్సిత్‌లకు అంగన్వాడీ టీచర్ లత సర్టిఫికేట్స్ బహుమతి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి మమత,కొడిమ్యాల సింగిల్ విండో డైరెక్టర్ రమేష్,ఎఎన్ఎం రాజేశ్వరి,ఆశా మల్లీశ్వరి,కొడిమ్యాల సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్స్,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని బండలింగాపూర్ గండి హనుమాన్ దేవాలయంలో నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ ఎల్.రమణ, జడ్పిచైర్‌పర్సన్ దావ వసంతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగస్వామ్యం కావడానికి వెళ్తున్న క్రమంలో నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు గండి హనుమాన్ ఆలయం వద్ద కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మొక్కను అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు మాధవచారి, వెంకటేష్‌లు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, రాష్ట్ర సంక్షేమ శాక మంత్రి కొప్పుల ఈశ్వర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ ఎల్.రమణ, జడ్పిచైర్‌పర్సన్ దావ వసంతలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్, ఎంపిపి మారు సాయిరెడ్డి, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలో వేరువేరు కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నక్క లక్ష్మణ్ యాదవ్,ప్రధాన కార్యదర్శి నాగుల రమేష్‌లు డిమాండ్ చేశారు.జగిత్యాల జిల్లా టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస్‌రావు ఆదేశాల మేరకు శనివారం వెల్గటూర్‌లో భిక్షాటన చేస్తూ నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో అసువులు బాసిన జర్నలిస్టుల కుటుంబాలు వీధిన పడుతున్నాయని వారి కుటంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రెస్‌క్లబ్ సభ్యులు తిప్పర్తి చంద్రమౌళి,జక్కాపురం స్వామి,జక్కపురం నారాయణ స్వామి,వకులబరణం సత్యం,పోడేటి రవి,జూపాక కిరణ్,గాలిపెల్లి నరేష్,బందెల నరేష్,కుషనపల్లి రాజేంధర్,కర్ణాల నాగరాజు,సింగు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణానికి చెందిన తోడేటి శ్రీకాంత్ తండ్రి తోడేటి



రాజమల్లయ్య శుక్రవారం రాత్రి ఆనారోగ్యంతో పరమపదించారు.శనివారం వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి తమ సానుభూతిని తెలిపిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,జగిత్యాల జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి.

## ఘనంగా లక్ష్మణ్‌కుమార్ జన్మదిన వేడుకలు

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జగిత్యాల డిసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, అధికార ప్రతినిధి పూసాల తిరుపతి, నాయకులు ఓరుగల శ్రీనివాస్, తోట మల్లేశం, వడ్లూరి ప్రవీణ్, తడగొండ తిరుపతి, శ్రీరామ్ అంజయ్య, దీకోండ తిరుపతి, తౌటు గంగాధర్, గర్వంధ సతీష్, ఉమ్మెంతుల పాపిరెడ్డి, లింగంపెల్లి సత్తయ్య తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ భూమిపై కన్ను..

-రెవెన్యూ భూమి కబ్జాకు యత్నం
-విలువైనా భూమిని కాజేసుందుకు గుర్తుతెలియని వ్యక్తులు
-కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు
-చోద్యం చూస్తున్న అధికారులు



కోనరావు పేట,ప్రభాతవార్త

ప్రభుత్వ భూమి పై కబ్జాదారుల కన్నుపడింది. లక్షలు విలువ చేసే భూమి, ప్రధాన రహదారి పక్కన ఉండడంతో ఎలాగైనా దానిని కాజేసేందుకు కుట్రలు పన్నుతున్నారు. ఆ భూమిని కొద్దిగా కొద్దిగా చదును చేస్తూ,మొత్తం భూమిని కబ్జా చేసేందుకు చదును చేసి సాగుకు సిద్ధం చేశారు. గుర్తు చేసిన వ్యక్తుల నుంచి విలువైనా భూమిని కాపాడేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామ శివారులో గల సిరిసిల్ల-నిమ్మపల్లి గ్రామాల ప్రధాన రహదారి పక్కన రెండు ఎకరాల రెవెన్యూ భూమి ఉంది. గతంలో హరిత హారంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు సైతం నాటారు. కానీ ఆ మొక్కల సంరక్షణ బాధ్యతలు పోలీసులు తీసుకోకపోవడంతో, ఆ మొక్కలు కాస్తా ఎండిపోయి నామా రూపాలు లేకుండా పోయింది. దీంతో కొంత కాలంగా ఆ భూమి కాస్తా బీడుగా మారింది. కొద్ది రోజులుగా లక్షలు విలువ చేసే భూమిని కాజేందుకు కొందరు కన్నేశారు. నిజామాబాద్ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కొద్ది రోజులుగా ఆ భూమిని చదును చేసే పనిలో పడ్డారు. ఎవరైనా స్థానికులు అడిగితే ఉపాధి హామీ పథకం కింద చదును చేస్తున్నామన్నాని నమ్మబలికారు. ఇల్లు నిర్మాణం చేసేందుకు ఆసైన్డ్ భూముల నుంచి మట్టిని తరలిస్తేనే, రెవెన్యూ అధికారులు హంగామా చేసి, కేసులు పెడతామని చెప్పడంతో పాటు ఫైన్‌లు వేసిన సంఘటనలు ఉన్నాయి. అలాంటిది ప్రభుత్వ భూమిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్,జేసీబీలతో చదును చేసి సాగు చేసేందుకు సిద్ధంగా ఉంచినప్పటికి, రెవెన్యూ అధికారులు చోద్యం చూడడం పట్ల స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ఆ భూమి చుట్టూ హద్దులు ఏర్పాటు చేసి, కంచె ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# భారత్ జోడో యాత్రతో బీజేపీ భయం పుట్టింది

-కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జీ కాముని వనిత

కోనరావు పేట,ప్రభాతవార్త



భారత్ జోడో యాత్రతో బీజేపీ పార్టీకి భయం పుట్టుకుందని కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జీ కాముని వనిత అన్నారు. శనివారం కోనరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ప్రజల్లో కాంగ్రెస్‌పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బీజేపీ పార్టీ కక్ష్యసాధింపు చర్యలకు పూనుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడం సరికాదని తీవ్రంగా ఖండించారు. ఆధాని ఆస్తులను పెంపుకు మద్ధతుగానే పీఎం నరేంద్ర మోడి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించే గొంతులను నొక్కివేసే కార్యక్రమాలను బీజేపీ ప్రభుత్వం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆస్తులను అమ్ముకుంటున్న బీజేపీ ప్రభుత్వం, రాహుల్ గాంధీ పై వేటు వేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. మరింతగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకవెళ్లతున్న కాంగ్రెస్ మండల వర్గాన్ని అభినందిస్తున్నామన్నారు. రాబోయే కాలంలో బీజేపీ పార్టీకి దేశ ప్రజలు,రాష్ట్ర ప్రజలు బుద్ధి చేప్పడం ఖాయమని, కాంగ్రెస్ వైపు ప్రజలు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముదువు శ్రీదేవి, మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, లక్ష్మారెడ్డి, మందాల లింబయ్య, సదానందం,శంకర్,నిత్యానందం, దర్ర రవి, పోచయ్య, పాకాల వినయ్‌గౌడ్,లింబయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి నాయకుల ఎస్పి కార్యాలయం ముట్టడి యత్నంను అడుకున్న పోలీసులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయం బిజేపి నాయకులు ముట్టడి ప్రయత్ననాన్ని పోలీసులు అడ్డుకున్నారు. శనివారం బిజేపి నాయకులు ఎస్పి కార్యాలయం ముట్టడించారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో సిఎం కేసిఆర్ చిత్రపటానికి మద్యం సీసాలతో నిరసన తెలిపిన బిజేపి నాయకులపై కేసు నమోదు చేసి అరెస్టు నిరసిస్తు బిజేపి నాయకులు ముట్టడి చేయడం జరిగిందన్నారు. బండి సంజయ్ చిత్రపటానికి తంబాకు వేసి నిరసన తెలిపితే వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం లేదని నాయకులు మండిపడ్డరు ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రదాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీపుల్స్ మార్చ్‌లో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.



మంచిర్యాల జిల్లా మెట్‌పల్లి నుంచి బయలు దేరిన కాంగ్రెస్ పార్టీ సిఎల్‌పి లీడర్ బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ హాత్ సే హాత్ అభియాన్ జోడో యాత్రలో కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ రామగుండం నియోజక వర్గ నాయకులు మాదరబోయిన రవి కుమార్, వీరబోయిన రవి యాదవ్, తాళ్లపల్లి యుగేంధర్, దాసరి విజయ్ కుమార్, ఈదునూరి హరిప్రసాద్, సింగం కిరణ్ గౌడ్, అప్పాసి శ్రీనివాస్, గజ్జల నాగరాజు, కాంపల్లి సంతోష్, అల్లి శంకర్ ఉన్నారు.




## కిక్ బాక్సింగ్ పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పట్టణంలోని 36వార్డులో కిక్ బాక్సింగ్ అసోసియోషన్ అధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ స్వీయ రక్షణ కోసం సావట్ కరాటు వంటి అత్మ రక్షణ వంటి విద్య నేర్చుకోవాలని అన్నారు. కిక్స్ బాక్సింగ్ పట్ల ప్రజలకు అవగాహన కలిగించేలా కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరం అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలు ఇలాంటి యుద్ధ ఆత్మరక్షణ విద్యలలో నైపుణ్యం క్రీడాకారుల మధ్య పోటీలు నిర్వహించి విస్తృ త స్థాయిలో అవగాహన కలిగిస్తున్నాయని అన్నారు. సిరిసిల్ల పట్టణంలో మిని స్టేడియంలో క్రీడాకులను ఉపయోగపడే విధంగా అన్ని హంగులతో రుపోందిచుకోవడం జరిగిందన్నారు. కిక్ బాక్సింగ్ విజేతలకు ప్రశంసా పత్రాలను ఇస్తు రాబోయే రోజుల్లో రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జరిగే కిక్ బాక్సింగ్ క్రీడ పోటీలో పాల్గొన్ని ప్రాంతానికి పేరు తీసుకరావాలని అన్నారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు, వినోద్ కుమార్, ప్రదాన కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే కేసులు నమోదు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధికి ప్రజల అదరణను చూసి ఓర్వలేక బిజేపి ప్రభత్వం కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేత పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధి పార్లమెంటు అదాని అస్తులపై ప్రశ్నింస్తే పది రోజుల్లో పాత కేసు రీఒపనింగ్ చేసి వేంటనే జేలు శిక్ష ,పార్లమేంట్ అనర్హత వేటు వేయడం రాజకీయంగా దెబ్బతీయం అన్నారు. అనర్హత వేటు ఉపసహరించుకోవాలని అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాలుక సత్యం, నక్క నర్సయ్య, రాజు,రియాజ్,శ్రీనివాస్, సురేష్,శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమీషనరేట్‌లో నిషేదాజ్ఞల పొడగింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రామగుండం కమీషనరేట్ పరిధిలోన పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతి లేని డ్రోన్, డిజే సౌండ్స్‌పై నిషేదాజ్ఞలను పొడగించడం జరిగిందని సిపి రెమా రాజేశ్వరీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేదాజ్ఞలను ఈ నెల 01 నుంచి మే 01 వరకు పొడగించినట్లు తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడగించబడే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఐపిసి 188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేదాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# అభివృద్ధి పై బహిరంగ చర్చకు మేం సిద్ధం.... మీరు సిద్ధమా.? : బిఆర్ఎస్ నాయకులు

## - విజయ రమణారావు చేసిన అనుచిత వ్యాఖ్యలపై భగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు



**ఎలిగేడు, ప్రభాత వార్త:**
నియోజకవర్గ అభివృద్ధి పై కాంగ్రెస్ నాయకులు బహిరంగ చర్చకు వస్తే ఎక్కడైన మేము చర్చకు సిద్ధమని ఎలిగేడు మండల టిఆర్ఎస్ నాయకులు సవాల్ విసిరారు. శనివారం ఎలిగేడు విలేకరులతో మాట్లాడుతూ.... అభివృద్ధి అంటే మాటలు చెప్పడం కాదని నీ హయంలో జరిగిన అభివృద్ధి టిఆర్ఎస్ ప్రభుత్వ 9 సంవత్సరాలు జరిగిన అభివృద్ధిపై ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో ప్రజలే తీర్పు చెబుతారని అన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి మాజీ ఎమ్మెల్యేకు మతిభ్రమించి ఓడిపోతాననే భయంతో విజ్ఞత లేకుండా మాట్లాడితే బాగుండదని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రి గురించి మాట్లాడే నువ్వు, ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నూతన ఎమ్మార్వో ఆఫీస్ పశువైద్యశాల నూతన గ్రామ పంచాయతీల నిర్మాణాలు స్మశాన వాటికలు కళ్యాణ మండపం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి కళ్ళ ముందు కనబడుతున్న కళ్ళులేని కబోది లాగా మాట్లాడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. అభివృద్ధి ప్రదాత అయిన పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని విమర్శించే అర్హత నీకు లేదని హితవు పలికారు. ఈ సమావేశంలో ఎంపిపి తానుపర్తి స్రవంతి మోహన్ రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజ నర్సయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి రామిరెడ్డి, సర్పంచులు మాడ కొండల్ రెడ్డి, ఐలయ్య యాదవ్, గోపి విజేందర్ రెడ్డి, కొండయ్య, సింగిల్ విండో చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ నర్సేని సుధాకర్ రావు, నాయకులు బద్ధం తిరుపతి రెడ్డి, పోచయ్య, బసంపల్లి వినోద్, విజయ్, బూర్ల సత్యం, కవ్వంపల్లి అనిల్, జల్లి రమేష్, అమ్ముల శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

## - మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్



**ప్రభాతవార్త, ఇల్లందకుంటః**
పదవ తరగతి పరీక్షలు ఈనెల 3 నుండి 13 వరకు ప్రతి రోజు ఉదయం 9ః30 నుండి 12ః30 గంటల వరకు నిర్వహించబడునని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందకుంట మండలంలో జెడ్‌పిహెచ్ఎస్ ఇల్లందకుంట సెంటర్ నందు 105 మంది, అదేవిధంగా మోడల్‌స్కూల్ టేకుర్తి నందు 44 మంది, మొత్తం ఇల్లందకుంట నుండి 149 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రెండు పరీక్ష కేంద్రాలకు సంబంధించి ఛీఫ్ సూపరెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్ ప్రభుత్వనిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారని తెలిపారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడునని, మొత్తం 11 మంది ఇన్విజిలేటర్‌లను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. పరీక్షా కేంద్రాలకు జి.సమ్మిరెడ్డి, జి.సాంబయ్య, ఛీఫ్ సూపరెంట్లు, జ్ఞాన సుధాకర్, తిరుపతి డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కావున విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి వారి పరీక్షా కేంద్రాలకు ఒక గంట ముందుగా హాజరు కావాలని కోరుచున్నారు.

# సింగరేణి భూముల క్రమబద్ధీకరణకు జూన్ 30 వరకు దరఖాస్తులను సమర్పించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**
జీవో నెంబర్ 76 ద్వారా అక్రమిత సింగరేణి భూముల క్రమబద్ధీకరణకు ఏప్రిల్ 1 నుంచి జూన్ 30 వరకు దరఖాస్తులను సిజిజి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 76 ప్రకారం పెద్దపల్లి జిల్లాలోని ఆక్రమిత సింగరేణి రెసిడెన్షియల్, కమర్షియల్ భూముల క్రమబద్ధీకరణకు 2014 జూన్ 02 కటాఫ్ తేదీ ఉండగా, దానిని 2020 జూన్ 02కు పొడగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 17వ తేదీన ఉత్తర్వుల సంఖ్య 28ని జారీ చేసి, నూతనంగా భూ క్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేసుకునేందుకు ఏప్రిల్ 1 నుంచి జూన్ 30 వరకు అవకాశం కల్పించిందని, సీజీజీ పోర్టల్ ద్వారా జూన్ 30లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

## - ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**
జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని, పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్, జిల్లా వైద్య ఆరోగ్య, విద్య, పోస్టల్, పంచాయతీ, విద్యుత్ శాఖ అధికారులకు, మున్సిపల్ కమీషనర్లు, ఇతర శాఖల అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం రోజున ఇంటర్ జనరల్ బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్ పేపర్ 2, వొకేషనల్ బ్రిడ్జి కోర్సు, ఫిజికల్ సైన్స్ పేపర్ 2 పరీక్ష జరుగగా 594 మంది పరీక్షకు హాజరు కాగా, 38 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ పరీక్షతో ఇంటర్ పరీక్షలు జిల్లాలో ముగిసాయని తెలిపారు. 2023 మార్చి 15 నుంచి ఏప్రిల్ 1 వరకు జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు.

# ఈ నెల 3 నుంచి పదవ తరగతి పరీక్షలు

**ముత్తారం, ప్రభాతవార్త.**
ఈ నెల 3 నుంచి 12 వరకు పదవ తరగతి పరీక్షలు జరుగనున్నాయని ఎంఇఓ తెలిపారు. ముత్తారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్‌లో మండలంలోని పదవ తరగతి విద్యార్థుల కోసం పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇందులో 225 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని, 14 మంది ఉపాధ్యాయులను విధులు నిర్వహించేందుకు నియమించడం జరిగిందని తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, 9 నుంచి పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, 9.35 తరువాత పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.

# అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

**కోరుట్ల, ప్రభాతవార్త**



ధర్మపురి నియోజకవర్గంలోని వెల్గటూర్ మండల పాశిగాను గ్రామస్థులు నిర్వహించిన నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపిన కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఇంథనల్ ప్రాజెక్ట్‌కు వ్యతిరేకంగా ఉన్న గ్రామస్థులు కలిసి కలెక్టరేట్ వెళ్తున్నారని, ముందు సమాచారంతో ఎమెల్సీ జీవన్‌రెడ్డిలను హౌజ్ అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంథనల్ ప్రాజెక్ట్‌ని రైతులు వ్యతిరేకిస్తున్నప్పటికీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఫ్యాక్టరీ పనులను ప్రారంభించడం సరికాదన్నారు. రైతులు వ్యతిరేకిస్తున్న ఫ్యాక్టరీని ఇక్కడితోనే ఆపివేయాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు.

# డిహెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన తాళ్ళపల్లి లక్ష్మణ్

**ఒదెల, ప్రభాత వార్త:**



ఒదెల మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన తాళ్ళపల్లి లక్ష్మణ్ తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్‌పిఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు దళిత నాయకులు మాట్లాడుతూ.... ఒదెల మండలంలో దళితులు హక్కుల కొరకు పోరాటం చేయడానికి ఎందరో దళిత నాయకులు ఉన్నప్పటికి మండలం నుండి కనగర్తి గ్రామానికి చెందిన తాళ్ళపల్లి లక్ష్మణ్ సిపిఐ పార్టీలో ఎన్నో ఏళ్ళుగా ఉద్యమాలు చేసి పేద ప్రజలకు వెన్నంటూ నిలిచిన దళిత నాయకుడు తాళ్ళపల్లి లక్ష్మణ్ ఎన్నిక కావడం పట్ల పలువురు దళిత నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# పదవి విరమణ పొందిన సైనికుని ఘన స్వాగతం

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గాజుల సమ్మయ్య 20 సంవత్సరాలుగా సైనికుడిగా పనిచేసి శనివారం పదవి విరమణ పొంది స్వగ్రామానికి రాగా వీణవంక మండల కేంద్రం నుండి బ్రాహ్మణపల్లి వరకు గ్రామస్థులు, బంధువులు డప్పు చప్పుళ్ళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికి, ర్యాలీ గా తీసుకువచ్చారు. దీనికి ముందు శంకరపట్నం మండలంలోని కల్వల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రసన్న, బిజెపి నేత గాజుల సమ్మయ్య, ఉప సర్పంచ్ శరత్ రెడ్డిలు, రాజయ్య, బిఆర్ఎస్ నేత రవీందర్, శ్రీకాంత్, జగన్, క్రాంతిలు పాల్గొన్నారు.

# టీడీపీ నియోజకవర్గ ఇంచార్జీగా మానుక ప్రవీణ్‌కుమార్



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**
తెలంగాణ దేశం పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీగా పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు మానుక ప్రవీణ్‌కుమార్‌ను నియమించినట్లు కాసాని జ్ఞానేశ్వర్ తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కొరకు సేవ చేసిన వ్యక్తని, కోరుట్ల టీడీపీ పట్టణాధ్యక్షునిగా 12పర్యాలుగా, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యునిగా, మెట్‌పల్లి, జగిత్యాల డిచ్‌పల్లి నియోజకవర్గ పార్టీ పరిశీలకులుగా పనిచేశారు. తన నియమానికి సమకరించి మాజీ ఎమెమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి, నిజామాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడుయాదగౌడ్‌కు కృతజ్ఞతలు తెలుపున్నానన్నారు.

# రెండవ విడత గొర్రెల పంపిణీకి కట్టుదిట్టమైన చర్యలు

**ర్త్రాష పశు సంవర్ధక శాఖ,సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**

**3.38 లక్షల లబ్దిదారులకు గొర్రెల యూనిట్ల పంపిణీకి ప్రణాళిక**

**కంటి వెలుగు క్రింద 97 లక్షల మందికి కంటి పరీక్షల నిర్వహణ**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

గొర్రెల పంపిణీ పథకం రెండవ విడత కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ,సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.శనివారం హైదారబాద్ నుండి రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి రెండవ విడత గొర్రెల పంపిణీ,కంటి వెలుగు,ఆరోగ్య మహిళా,పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం,58,59,76,118 ప్రభుత్వ జివోల ప్రకారం చేయవలసిన క్రమబద్ధీకరణ,పోడు భూములపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.సబ్సిడితో గొర్రెల యూనిట్ పంపిణీ చేయాలని నిర్ణయించిన సిఎం కెసిఆర్ 2017లో గొర్రెల పంపిణీ పథకం ప్రారంభించారని,రాష్ట్ర వ్యాప్తంగా 7.31 లక్షల మంది లబ్ధిదారులను ఎంపిక చేసి 50 శాతం మొదటి దశలో పంపిణీ పూర్తి చేశామని అన్నారు.ప్రస్తుతం రెండవ విడత గొర్రెల పంపిణీ కింద పెండింగ్‌లో ఉన్న 3.38 లక్షల మంది గొర్రెల యూనిట్ల పంపిణీ జరుగుతుందని అన్నారు.గొర్రెల యూనిట్ వ్యయాన్ని ప్రభుత్వం 1.25 లక్షల నుంచి 1.75 లక్షలకు పెంచిందని,వీటిలో 25 శాతం అంటే 43 వేల 750 రూపాయలు లబ్ధిదారుడి వాటా,మిగిలిన ఒక లక్షా 31 వేల 250 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ విడుదల చేస్తుందని,జిల్లాలో ఉన్న లబ్ధిదారులతో అవగాహన సమావేశాలు నిర్వహించి లబ్ధిదారుల నుండి వాటా సేకరించాలని మంత్రి తెలిపారు. గొర్రెలు కొనుగోలుకు సంబంధించి సమీపంలో ఉన్న మార్కెట్‌లను మ్యాపింగ్ చేయడం జరిగిందని,ప్రతి జిల్లా నుంచి సీనియర్ స్థాయి అధికారని నియమించి గొర్రెలను కొనుగోలు చేయాలని అన్నారు.మహిళా దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన ఆరోగ్య మహిళ కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 22 వేల 333 మహిళలు పరీక్షలు నిర్వహించి 1132 మంది తదుపరి చికిత్స కోసం రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని రిఫరల్ ఆసుపత్రిలో అవసరమైన వసతులు కల్పిస్తున్నామని, మహిళలకు పూర్తి చికిత్స ప్రాధ్యానతతో ఉచితంగా అందిస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల కేటాయింపులో మంచి పురోగతి ఉందని సీఎస్ అభినందించారు.ఏప్రిల్ 15 నాటికి లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్ నమోదు పూర్తి చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అదనపు కలెక్టర్ బిఎస్ లత,మంద మకరంద్,సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశువులకు ఏక వార్షిక ధాన్యం జాతి

### పశుగ్రాసం ఎంతో మేలు




**జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :**

రైతులు ముఖ్యంగా పాడి పశువుల పెంపకంలో పశుగ్రాస విత్తనాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది.పశువైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై అందజేస్తున్న ఎక వార్షిక ధాన్యం జాతి సిఎస్‌ఎచ్ 24 హైబ్రిడ్ జొన్నరకం పశుగ్రాస విత్తనాలను పాడి రైతులు సాగు చేసుకున్నచో అధిక పోషక విలువలు కల పశుగ్రాసం పెంపొందవచ్చని అధిక లాభాలు పొందవచ్చని పశువైద్య సబ్ సెంటర్ లక్ష్మీపూర్ గ్రామ వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ పాడి రైతులకు సూచించారు.ధాన్యం జాతి రకానికి చెందిన సిఎస్‌ఎచ్ 24 ఎమ్‌ఎఫ్ అనే రకపు హైబ్రిడ్ జొన్న పశుగ్రాస విత్తనాలు విత్తన మోతాదు 15 నుండి 20 కిలోలు ఒక ఎకరానికి సాగు చేయవచ్చు సాగు పద్దతిగా వేద జల్లటం ఒక్కసారి విత్తినచో రెండు మూడు సంవత్సరాల వరకు కోతల పొందవచ్చును,కోతలు మొదట 50 రోజుల నుండి తర్వాత 30 రోజుల వరకు కోత దశలో కోయవచ్చును.కోతల సంఖ్య ఏడు నుండి ఎనిమిది కోతల వరకు ఉంటుంది.వచ్చి మేత దిగుబడి సంవత్సరానికి 90 టన్నులు వరకొస్తుంది.పోషక విలువలు ఎక్కువ కలిగి తొందరగా జీర్ణం అవుతుంది.కావున పాడి రైతులు మేలు రకమైన పశుగ్రాస విత్తనాలను పెంపొందించి అధిక రాబడి పొందవచ్చని పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీవీర హన్మాన్ విజయయాత్ర





**కోరుట్ల, ప్రభాతవార్త**

విశ్వహిందూ పరిషత్ యువత విభాగమైన భగరంగ్‌దళ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా యువతలో ధర్మనిష్ట పెంచేలా, దేశరక్షణకై ముందుకు సాగేలా ప్రతి సంవత్సరం వీరహన్మాన్ విజయయాత్ర జరుపుకుంటున్నాం. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కోరుట్ల నగరంలో యువతను జాగృతి చేయడానికి, హిందూ ధర్మం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను ఎదుర్కోనేలా సంఘటితం చేసేలా ప్రేరణ కలిగించడానికి శ్రీవీర హన్మాన్ విజయయాత్రను శనివారం నిర్వహించారు. ఈబైక్ ర్యాలీ కార్యక్రమాన్ని స్థానిక వేంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో గల హన్మాన్ విగ్రహం నుండి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమెమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ సంజయ్‌కుమార్, బీజేపీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జెఎన్.వెంకట్, బీజేపీ ముఖ్యనాయకులు సురభి నవీన్‌కుమార్, మాజీ జడ్పీటీసీ తుల ఉమలతో పాటూ స్థానిక హిందూ యువత, హన్మాన్ దీక్షాస్వాములు, వివిధ పార్టీ ప్రముఖులతో పాటూ కోరుట్ల, కథలాపూర్ పరిసరాల యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ, ఆర్‌ఎస్‌ఎస్ భజరంగ్‌ధళ్ పలు పార్టీ నాయకులు, యువత పాల్గొన్నారు.

## దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగ హక్కులు ప్రమాదంలో పడ్డాయి

**చిగురుమామిడి, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల గాంధీ ఎంపి సభ్యత్వంపై పాంర్లమెంట్‌లో అనర్హత వేటు ఎత్తివేయాలని పిసిసి, డిసిసి ఆదేశాల మేరకు శనివారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎస్‌ఎల్ గౌడ్ హాజరై కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు, ఆహంకారానికి నిదర్శనమని అన్నారు. నరేంద్ర మోదీ సర్కార్ తీరుతో దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం హక్కులు ప్రమాదంలో పడ్డాయన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నేపథ్యంలో మోడీ ప్రభుత్వం జీర్ణించుకోలేక పోయిందని, ఇది నిరంకుశ ప్రభుత్వానికి అత్యంత క్రూరమైన నిదర్శనం అని వారు అన్నారు. రాహుల్ ఉదంతాన్ని మేమంతా తీవ్రంగా వ్యతిరేకించి ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్, ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, మైనార్టీ సెల్ ఎండీ షాబుద్దిన్, బీసీ సెల్ పొన్నం సంపత్, మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, వంగ కనుకయ్య, వడియాల సుధాకర్‌రెడ్డి, గట్టు ప్రశాంత్, బొమ్మగాని ప్రశాంత్, వడియాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**కథలాపూర్, ప్రభాతవార్త**




మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు శనిగారపు అశోక్, ఇజ్రాయిల్ ప్రవాస భారతీయులు శాలివాహన సంఘ సభ్యులు గుమ్మిర్యాల గ్రామానికి చెందిన అరెపల్లి శ్రీనివాస్‌కు రూ. 50వేల ఆర్థికసాయం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్‌కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతని ధీనావస్థను చూసి చలించి చికిత్స నిమిత్తం సహాయం చేసినట్లు తెలిపారు. సహకారం అందజేసిన ప్రవాస భారతీయులు దేవరాజం, చిన్నయ్య, గణేష్, అశోక్, చక్రపాణి, ప్రశాంత్, రాజు, యాదగౌడ్, అశోక్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శనిగారపు అశోక్, దేగం యాదగౌడ్‌లు పాల్గొన్నారు.

## శభాస్ కోరుట్ల మున్సిపల్ కమీషనర్

**కోరుట్లలోని నర్సరీకి మంత్రి కేటీఆర్ ఫిదా**

**కోరుట్ల, ప్రభాతవార్త**

కోరుట్ల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీలో విరబూసిన గులాబీ అందాలకు మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ముగ్ధదయ్యాడు. నర్సరీ ఫోటోలను తన వ్యక్తిగత ట్విట్టర్ ఖాతాలో శనివారం రాత్రి పోస్ట్ చేసి ఈ అందమైన ఫోటోలు ఎక్కడి నుండి వచ్చాయో ఊహించడం..? అంటూ నెటిజనలను మంత్రి ప్రశ్నించారు. జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపాలిటీలో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సిరీలోని విరబూసిన గులాబీలు అంటూ తానే సమాధానం ఇచ్చారు. కోరుట్ల నర్సరీలాగే రాష్ట్ర పురపాలక పట్టాభివృద్ధిశాఖ తెలంగాణలోని 141పట్టాణాల్లో 1012నర్సరీలను నిరవ్హిస్తున్నట్లు చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాల్ కార్పోరేషన్‌లో మరో 600వందల నర్సరీలు ఉన్నట్లు తెలిపారు. గ్రేట్ జాబ్ కోరుట్ల మున్సిపల్ కమీషనర్ అంటూ.. మంచి పని ని కొనసాగించండి అంటూ ట్విటర్ వేదికగా మంత్రి కేటి .రామారావు అభినందించారు.



# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వెంచర్లు

**- పట్టించుకోని మున్సిపల్ అధికారులు**
**- సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు**



**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ మున్సిపల్ పరిధిలో లే అవుట్ లేని వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు ఆరోపించారు. వేములవాడ డివిజన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో కూల్చేసిన లే అవుట్లు ఎన్ని మున్సిపల్ పరిధిలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎంత మందికి అనుమతులు ఇచ్చారు, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఎందుకు మారుతున్నారనే సందేహాలు వ్యక్తం చేశారు. గతంలో మట్ట శ్రీనివాస్‌రెడ్డిని ఎందుకు బదిలీ చేశారు, లే అవుట్ పర్మిషన్ ఇవ్వనందుకు శ్యాంసుందం రావును పటి ంచారా, అన్వేష్ దీర్ఘకాలిక సెలవుపై ఎందుకు వెళ్లారని అను మానం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నాయకుల అక్రమ లే అవుట్ చేసినా ఎందుకు కూల్చివేయలేదు, ఇతర వ్యక్తుల లే అవుట్‌లు కూల్చివేయడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదన్నారు. పర్మిషన్, నిబంధనలు లేని లే అవుట్ల వల్ల ప్రజలు కొన్ని లక్షల రూపాయలు నష్టపోతున్నారని, రియల్ ఎస్టేట్ పేరుతో ప్రజలకు నష్టం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ లే అవుట్లపై చర్యలు తీసుకోవాలని, లే అవుట్ పర్మిషన్ లేని భూములను ప్రజలకు గుంట మరియు రెండు గుంటలు అగ్రికల్చర్ పేరుతో సబ్ రిజిష్టర్ రిజిస్ట్రేషన్ చేయడం వల్ల కూడా ప్రజలు నష్టపోతున్నారని వెంటనే రిజిస్ట్రేషన్ చేయడం ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఎగమంటి ఎల్లారెడ్డి, మల్లారపు ప్రశాంత్, జవ్వాజి విమలక్క, గురుజల శ్రీధర్, రవి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తిలో అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఏప్రిల్ 2 ఆదివారం అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం సందర్భంగా శనివారం ముందస్తుగా పాఠశాలలో విద్యార్థులచే సామూహిక పుస్తక పఠనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "డెన్మార్క్ దేశానికి చెందిన ప్రఖ్యాత బాల సాహిత్య రచయిత హన్స్ క్రిస్టియన అండర్సన్ 2 ఏప్రిల్ 1805న జన్మించాడని, ఆయన పుట్టినరోజైన ఏప్రిల్ 2ను అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవంగా ఇంటర్నేషనల్ బోర్డ్ ఆఫ బుక్స్ ఫర్ యంగ్ పీపుల్ అనే స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తుందని,



1967 నుంచి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2వ తేదీన అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారని, పిల్లల్లో పఠనాసక్తిని కలిగించడం, పెంపొందించడం, పిల్లలతో పాటు పెద్దల్ని కూడా బాల సాహిత్యం వైపు ఆకర్షించడం అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని, చిరిగిన చొక్కా అయినా తొడుక్కో... కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో.. ఓ మంచి పుస్తకం స్నేహితుడితో సమానమని, ఓ మంచి పుస్తకం జీవితాన్ని మారుస్తుందని కందుకూరి వీరేశలింగం పంతులు చెప్పిన మాటలు నేటికీ పుస్తక ప్రియుల చెవుల్లో మారుమ్రోగుతూనే ఉంటున్నాయని, కాలం ఎంత మారినా పుస్తక ప్రియులకు కొదవలేదని, సినిమాలు, టెలివిజన్, ఇంటర్నెట్, మొబైల్ వంటి ఇతరములు ఎన్ని దరిచేరుతున్నా పుస్తకం విలువ చెక్కు చెదరడం లేదన్నారు. పుస్తకం అమ్మలా లాలిస్తుందని, నాన్నలా ఆదరిస్తుందని, గురువులా హితబోధ చేస్తుందని, ఒంటరితనంలో స్నేహితుడిలా అక్కున చేర్చుకుంటుందని, బాధపడే వారిని ఓదారుస్తుందని, అలసిన మనసులను సేదతీరుస్తుందని, అందుకే పుస్తకం అనితరమైన ఆయుధంగా, నేస్తంగా సమస్తంగా అనిన తరాల వారిని అలరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కడారి నరేష్, ముఖేష్, రవి, చంద్రకళ, మమత, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ సస్పెన్షన్‌ను వెనక్కి తీసుకోవాలి



**చందుర్తి, ప్రభాతవార్త :**
ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పై పార్లమెంటరీ సెక్రట రియట్ తన సభ్యత్వాన్ని రద్దు చేస్తూ వేసిన అనర్హత వేటును వెంటనే వెనక్కి తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ ముఖ కార్యకర్తల సమాఏశం జరిగింది. ఈ సందర్భంగా రాజనన సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు మాట్లాడుతూ ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీపైన బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తున్న కక్షపూరిత చర్యలకు నిరసనగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ కక్షపూరితమైన వైఖరితో రాహుల్‌గాంధీపై కేసులు పెట్టించి అనర్హత వేటు వేశారన్నారు. ప్రధాని ఇచ్చిన హామీలను మరిచిపోయారని యువతకు హామీ ఇచ్చిన ఉద్యోగాల భర్తీ ఏమైందని, నల్లధనం వెనక్కి తీసుకొచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షల రూపాయలు జమచేస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీపై పెట్టిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీ పెద్ద స్థాయిలో ఉద్యమిస్తుందన్నారు. దేశ ప్రజలు ప్రతిఒక్కదాన్ని గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలే మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, ఎంపిటిసి మ్యాకల గణేష్, నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం, ప్రసాద్, దేవస్వామి, సంతపూరి బాలు, శేఖర్, నందు, దెబ్బడి వెంకటేశం, ఇందూరి మధు, దారం చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీపై అనర్హత వేటు ఎత్తివేయాలి

**- చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్**



**గంభీరావుపేట, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై విధించిన అనర్హత వేటు తక్షణమే ఎత్తివేయాలని చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ డిమాండ్ చేశారు. పిసిసి మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం నిరంకుశత్వాన్ని నియంతృత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని మండపడ్డారు. ప్రజల చేత ఎన్నుకోబడిన గాంధీ కుటుంబ వారసుడైన రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయడం అభివర్ణించారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర దిగ్విజయంగా ముగియడం జీర్ణించుకోలేని బిజెపి ప్రభుత్వం రాహుల్‌గాంధీని ప్రజల నుండి దూరం చేయాలనే పన్నాగంతో సభ్యత్వాన్ని రద్దు చేశారని ఆరోపించారు. కులము మతం పేరిట దేశాన్ని విభజిస్తూ అధికార బలంతో దేశ సంపదను కొంతమంది సంపన్నులకు కట్టబెడుతూ పేద మధ్య తరగతి కుటుంబాలను నయవచంన చేస్తూ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిష్క్రమించబోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, ఎంపిటిసి పర్శరాములు, జిల్లా కార్యదర్శి తిరుపతిగౌడ్, వివిధ గ్రామశాఖ అధ్యక్షులు పాపగారి రాజు, భాస్కర్, ఓరుగంటి నర్సింహులు, లచ్చయ్య, విఠల్‌గౌడ్, జంగం రాజు, మహమూద్ ఉమర్ ఆలీ, మహేష్, పంతం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ "ఉపాధ్యాయ రత్న" బిరుదు పొందిన గంగరాజం

**రాయికల్, ప్రభాతవార్త :**



రాయికల్ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వేల్పుల గంగరాజం ఉత్తమ ఉపాధ్యాయ రత్న బిరుదు పురస్కారం అందుకున్నారు. గాన కోకిల కళానికేతన్ రాష్ట్ర స్థాయిలో వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందించిన వ్యక్తులకు పురస్కారాలకు ఎంపిక చేశారు. కాగా రాయికల్ పట్టణానికి చెందిన వేల్పుల గంగరాజం స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ, వృత్తి నిబద్ధతతో బాధ్యతలు నిర్వర్తిస్తూ తనకున్న కళా నైపుణ్యంతో ఎంతోమంది వ్యక్తులకు, నాయకులకు మోటివేటర్‌గా, వక్తగా విభిన్న అంశాలపై అవగాహన కల్పిస్తూ తన ప్రతిభా పాటవాలను చాటారు. కాగా ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా, స్కిల్ డెవలప్‌మెంట్ మోటివేటర్‌గా సేవలందించినందుకు గాను ఉత్తమ ఉపాధ్యాయ రత్న బిరుదు ప్రదానం చేస్తూ ప్రశంసా పత్రం జ్ఞాపికను గాన కోకిల కళానికేతన్ సంస్థ వారు ప్రకటించగా ఇట్టి పురస్కారాన్ని జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ చైర్మన్ భోగ శ్రావణి, గాన కోకిల కళానికేతన్ గౌరవ అధ్యక్షులు ఎమ్మెల్సీ ఎల్.రమణ చేతుల మీదుగా గంగరాజం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గాన కోకిల కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్, అధ్యక్షులు క్యాదాసు నాగయ్య, పొలేస్తరాలయం చైర్మన్ కొండలరావు, ఐఎంఏ అధ్యక్షులు తాటిపాముల సురేష్, తదితరులు పాల్గొన్నారు. కాగా ఉత్తమ ఉపాధ్యాయ రత్న పురస్కారాన్ని పొందిన గంగరాజంను పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు.

## గిఫ్ట్ ఏ స్మైల్ కింద పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు అందజేత

**- మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ప్రజాప్రతినిధులు, విద్యార్థులు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా మంత్రి కేటిఆర్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల నేపథ్యంలో ప్యాడ్‌లు, పెన్నులు అందించగా ఎంపీపీ పడగల మానస చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాగా చదివి పదవ తరగతి పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్యాడ్లు, పెన్నులు అందించిన మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడిగెల మానస, సర్పంచ్ అంకారపు అనిత, ఎంపిటిసి కోడి అంతయ్య, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గజబీంకార్ రాజన్న, గ్రామశాఖ అధ్యక్షులు బండి జగన్, స్కూల్ చైర్మన్ కందుకూరి రామగౌడ్, వైస్ చైర్మన్ ఎండి షహేదా బేగం, పద్మానగర్ సర్పంచ్ ముడారి పోశయ్య, నాయకులు నేరెళ్ల అనిల్‌గౌడ్, హమీద్, హెచ్ఎం గోవర్ధన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కల్లం కోసం నిధులు మంజూరు చేయాలి



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండల కేంద్రంలో కర్ణం కుంటలో వరి ధాన్యాన్ని ఆరబెట్టడానికి స్థలం మరమ్మతు చేయుటకు నిధులు మంజూరు చేయాలని చందుర్తి సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌కు రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో రైతులు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ మండల కేంద్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టడానికి స్థలం లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే స్థలాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి సత్యం, మర్రి మల్లేశం, రమేష్, రాజేశం, పులి నారాయణ, లక్ష్మీరాజం, షిరిడి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలను రద్దు చేసి అన్ని కార్మిక సంఘాలతో సంప్రదింపులు జరపాలి

- ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.




సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడం చాతకాకపోతే గుర్తింపు, ప్రాతినిధ్యం సంఘాలను రద్దు చేసి అన్ని కార్మిక సంఘాలతో సంప్రదింపులు జరపాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య సింగరేణి యాజమాన్యంను, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగిన ఆరు సంవత్సరాలైతే, కాలపరిమితి ముగిసి నాలుగు సంవత్సరాలు గడిచినందని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యం ప్రొడక్షన్ పీరియడ్ పేరుతో ఎన్నికలు రెండు నెలలు వాయిదా వేయాలని కోర్టుకు వెళ్లడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. దీన్ని బట్టి సింగరేని యాజమాన్యంకు ఎన్నికలంటే ఇష్టం లేదని, యాజమాన్యంకు తొత్తుగా ఉన్న టిబిజికెఎస్‌తో అంటకాగుతూ, ఆర్టీసీలో లాగా సింగరేణిలో కూడా ఎన్నికలు రద్దు చేయడానికి కుట్రలు పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. సింగరేణిలో ఎన్నికలు నిర్వహించాలని, లేకుంటే అన్ని కార్మిక సంఘాలతో కలిసి సమ్మె నోటీసు ఇస్తామని యాజమాన్యంను హెచ్చరించారు. సమావేశంలో నాయకులు మడ్డిఎల్లాగౌడ్, రంగు శ్రీనివాస్, గోషిక మోహన్, ఎస్.వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, ఉప్పులేటి తిరుపతి, తాని రాజబాబు, బి.ప్రభుదాస్, డి.సారయ్య, ఆకునూరి శంకరయ్య, బండారి కనకయ్య, రమేష్ గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, డి.సాయన్న, సంగి సమ్మయ్య, తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులున్నారు.

# జిఎం ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన నూతన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 నూతన జిఎంగా చింతల శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించిన తరువాత తన ఛాంబర్‌లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజలు చేసి, టెంకాయలు సమర్పించి జిఎంగా బాధ్యతలు చేపట్టి ఫైల్‌పైన సంతకం చేవారు. అనంతరం అన్ని డిపార్ట్‌మెంట్‌ల అధికారులు, క్లరికల్ సిబ్బంది, ఉద్యోగులు జిఎంను శాలువాలు కప్పి, పూలబొకేలు అందజేసి సన్మానించారు. అనంతరం సుందిళ్లలోని శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి ఆలయంను దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ సాంబయ్య, జిఎం క్వాలిటీ ఆర్జీ రీజియన్ కెవి రావు, ఎజిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, ఏరియా ఇంజనీర్ రాంమ్మూర్తి, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, ఏరియా సేఫ్టీ అధికారి సత్యానారాయణ, ఎజిఎం ఐఇడి ఆంజనేయులు, లెవన్ గ్రూప్ ఏజంట్ చిలక శ్రీనివాస్, వన్ గ్రూప్ ఏంజట్ బానోతు సైదులు, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, ఆడిట్ అధికారి రాజం, సర్వే అధికారులు ప్రభాకర్, ఎస్టేట్ మెనేజర్ బాలసుబ్రహ్మణ్యం, టిబిజికెఎస్ జిఎం ఆఫీస్ ఇన్‌ఛార్జి ప్రవీణ్ కుమార్, పర్చేస్ అధికారి శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, సీనియర్ పీవో బంగారు సారంగపాణి, శ్రావణ్, నరేన్ చక్రవర్తి, ఇతర అధికారులున్నారు. అనంతరం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను జిఎం చింతల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలువగా, నూతనంగా జిఎంగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను ఎమ్మెల్యే చందర్ ఘనంగా సన్మానించారు.

## ఛలో ఢిల్లీ పోస్టర్ ను ఆవిష్కరించిన బొద్దుల లక్ష్మణ్

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామంలో ,అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో బిసిలకు 50శాతం రిజర్వేషన్‌ను కల్పించాలని,జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహింబోతున్న ఛలో ఢిల్లీ పోస్టర్ ను ఆవిష్కరించిన కేసీఆర్ సేవాదళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాక్షులు,పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాక్షులు,జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్.ఈ సందర్భంగా బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు సాధించడానికి జాతీయ బిసిల సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఏప్రిల్3,4 తేదీల్లో ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద ధర్న కార్యక్రమాన్ని చేపట్టినారు.ఈ కార్యక్రమానికి జాతీయ బిసి సంక్షేమ సంఘం జూలపల్లి మండల అధ్యక్షులు జెట్టి సతీష్,దండే వెంకటేశ్వర్లు,చాతళ్ళ కాంతయ్య,బొద్దుల సాయినాథ్,పెద్దగొల్ల కనకయ్య, వేల్పుల లింగయ్య, రాయనవేని శ్రీనివాస్,బొల్లంతయ్య, రంగు శేఖర్,వేల్పుల గట్టయ్య,బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఓసిపి 5 కేసుపై కోర్టులో విచారణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఓసిపి 5 మూలంగా గోదావరిఖనిలో భారీ బ్లాస్టింగ్‌లు, పర్యావరణానికి హానీ జరుగుతుందని, దీని వల్ల ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్ గోదావరిఖని సీనియర్ సివిల్ జడ్జీ, మండల లీగల్‌సెల్ అథారిటీలో జనవరి 14, 2023న కేసు వేశారు. ఈ కేసులో శనివారం విచారణ జరిగింది. విచారణకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు హాజరు కాగా, సింగరేణి అధికారులు హాజరు కాలేదు. దీంతో కేసును మే 30కి వాయిదా వేశారు. సింగరేణి వారు ఖచ్చితంగా కోర్టుకు హాజరై సంజాయిషీ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు కూడా పూర్తి వివరాలో కోర్టుకు హాజరు కావాలని ఆదేశించారు.

# రేపటి నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రేపటి నుంచి ఈ నెల 11 వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని ఎంఇఒ సంపత్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. రామగిరి మండలం, యైటింక్లయిన్ కాలనీ పరిసర 10వ తరగతి విద్యార్థులకు యైటింక్లయిన్‌కాలనీలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ పరీక్ష కేంద్రంలో 258 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, 15 మంది ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్స్‌గా విధులు నిర్వర్తిస్తారని, ఉదయం 9.30 నుంచి 12.30గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని, 9.35 తరువాత పరీక్ష కేంద్రంలోనికి అనుమతించరని, పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.




## దివ్యాంగుల మధ్యలో జన్మదిన వేడుకలు జరుపుకున్న విలేఖరి

-అనంతరం రక్తదానం

సుల్తానాబాద్,ప్రభాతవార్త :



ఆడంబరాలకు పోకుండా దివ్యాంగుల మధ్యలో జన్మదినోత్సవాన్ని ఆనందోత్సహాల మధ్య సుల్తానాబాద్ ప్రముఖ పత్రిక (ప్రజావాణి) విలేఖరి రితిక్‌రావు జరుపుకుని పలువురికి ఆదర్శంగా నిలిచారు. సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికాలంగుల పునరావాస కేంద్రంలో పట్టణానికి చెందిన దంపతులు సరళ(మనం) సంజయ్(జనంసాక్షి) ల కుమారుడు రిపోర్టర్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలో ఉన్న దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రితిక్‌రావు మాట్లాడుతూ యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్‌కుమార్ ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆధ్వర్యంలో జన్మదినోత్సవాన్ని జరుపుకోవడం చాల ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. పుట్టినరోజు అంటే పదిమంది ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో నా పుట్టినరోజును ఎలాంటి హంగులు ఆడంబరాలు లేకుండా ఈ దివ్యాంగులకు అన్నం అందించడంలో వున్నా ఆనందం చెప్పనలని కానిదని ఆనందంలో మునిగిపోయారు. అనంతరం యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజకుమార్ మాట్లాడుతూ చెప్పినవి వినేవారే కానీ ఆచరించేవారు చాల తక్కువ ఉంటారని,కానీ రితిక్ ఆలా కాకుండా చేసి చూపించాడని అభినందించారు. అతనిని ఆదర్శంగా తీసుకొని పలువురికి అన్నదానం చేసి ఆదుకోవాలన్నారు. దివ్యాంగుల పునరావాస కేంద్రానికి ఆటో అవసరం ఉందని దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహకరించాలని ఈ సందర్భంలో రాజ్‌కుమార్ కోరుకున్నారు. అనంతరం కరీంనగర్ లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మరాజ్‌కుమార్,కంప్యూటర్ ఆపరేటర్ ధర్మేందర్ సెంటర్ ఇన్చార్జి శ్రీనివాస్,దేశెట్టి రమేష్,స్నేహితురాలు శ్రీయ,అంకిత,శ్రావణి,తదితరులు పాల్గొన్నారు.

## సమష్టి కృషితోనే విజయం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సమష్టి కృషితోనే విజయాలు సాధ్యమని మందమర్రి జిఎం జి.మోహన్ రెడ్డి అన్నారు. శనివారం యైటింక్లయిన్‌కాలనీలోని ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో మైనింగ్ సిబ్బంది ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రతి ఉద్యోగి రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనకు కష్టించి పని చేయాలని కోరారు. ఉత్పత్తి లక్ష్యాలు సాధించినప్పుడే సంక్షేమ చర్యలు వేగంగా అమలు చేయగలుగుతామని వెల్లడించారు. పదోన్నతిపై వెళ్తున్న మోహన్ రెడ్డిని మైనింగ్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ అసోసియేషన్ నాయకులు మాదాసు రాంమ్మూర్తి, దొంగరి శ్రీనివాస్, చల్ల రవీందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, ప్రసన్న కుమార్, అజయ్, రమేష్ బాబు, రాజారాం, జావిద్ తదితరులున్నారు.

# రాహుల్‌గాంధీపై బిజెపి కక్షపూరిత వైఖరి

- వ్యాపార సంబంధాలు బయటపెట్టినందుకే
రాహుల్‌గాంధీపై వేటు

- టిపిసిసి సభ్యులు నాగుల సత్యనారాయణగౌడ్



వేములవాడ, ప్రభాతవార్త :
ప్రతిపక్షాల గొంతు నొక్కేలా కేంద్రంలోని బిజెపి సర్కార్ రాహుల్‌గాంధీపై కక్షపూరిత వైఖరి అవలంభిస్తోందని టిపిసిసి సభ్యులు నాగుల సత్యనారాయణగౌడ్ అన్నారు. వేములవాడ పట్టణంలో ఆది శ్రీనివాస్ నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీకి ఆదానికి మధ్య ఉన్న సంబంధాన్ని ఆర్థిక వ్యాపార వాణిజ్య సంబంధాలను ఆధారాలతో సహా బయటపెట్టే రాహుల్ గాంధీ ప్రసంగాన్ని పార్లమెంట్ రికార్డులో లేకుండా చేశారని ఆయన ఆరోపించారు. అనంతరం సూరత్ కోర్టులో స్టే విధించి ఉన్న కేసును 24 గంటల్లో రీ ఓపెన్ చేసి రాహుల్‌గాంధీకి శిక్షపడేలా చేశారని 48 గంటలు దాటకముందే అధికార నివాసం ఖాళీ చేయాలని పార్లమెంట్ కార్యాలయం నుండి ఉత్తర్వులు ఇవ్వడం వెనుక ఏవిధంగా న్యాయవ్యవస్థను తప్పుదారి పట్టించారో స్పష్టమవుతుందన్నారు. భారత్ జోడో యాత్రతో దేశ ప్రజలకు కాంగ్రెస్‌పై వస్తున్న ఆదరణ చూసి బిజెపి జీర్ణించుకోవడం లేదని వారన్నారు. వారి వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాయకులు సాంగ స్వామి యాదవ్, చిలుక రమేష్, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, చీకోటి శ్రీహరి, పాత సత్యలక్ష్మి, చిలివేరి శ్రీనివాస్‌గౌడ్, నాగుల రాముగౌడ్, దండుగుల తిరుపతి, కోలకాని రాజు, ఖమ్మం గణేష్, పల్లపు రాజేందర్, గెంటల ప్రకాష్, మెండె రాజు, లింగంపల్లి కిరణ్, వరిజి మల్లేశం, ఎర్ర శ్రావణ్, మామిడాల శ్రీకాంత్, పల్లకొండ అమర్, నక్క సాయి తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి దంపతుల ఔదార్యం

- అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు విరాళం



తంగళపల్లి, ప్రభాతవార్త :
తంగళపల్లి మండలంలోని గోపాలరావుపల్లెలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు జడ్పిటిసి దంపతులు పూర్మాని మంజుల-రామలింగారెడ్డిలు రూ.10 వేల విరాళం అంబేద్కర్ సంఘం నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు తమవంతు సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు విరాళం అందించిన జడ్పిటిసి దంపతులకు అంబేద్కర్ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువకులకు వాలీబాల్ కిట్లను అందించిన బిఆర్ఎస్ యూత్ నాయకులు బొలగం సతీష్‌గౌడ్



తంగళపల్లి, ప్రభాతవార్త :
తంగళపల్లి మండలంలోని జిల్లెళ్ల గ్రామంలో తెరాస యూత్ నాయకుడు బొల్గం సతీష్‌గౌడ్ యువకులకు వాలీబాల్ కిట్లను అందించగా స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా యువకులకు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులకు వాలీబాల్ కిట్లను అందించిన సతీష్‌గౌడ్‌ను గ్రామస్తులు అభినందించారు. అలాగే క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్ల మధు, ఉపసర్పంచ్ నర్ర సతీష్‌రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ భాస్కర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఆసరి బాలరాజు యాదవ్, మండల మైనారిటీ అధ్యక్షుడు రషీద్‌ఖాన్, బొల్గం శ్రీనివాస్‌గౌడ్, ఉమేష్‌గౌడ్, పూర్ణచందర్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులుగా రావుల రాజేందర్ నియామకం



గోదావరిఖని, ప్రభాతవార్త.
పెద్దపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులుగా గోదావరిఖనికి చెందిన రావుల రాజేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. దీంతో పెద్దపల్లి జిల్లా అధ్యక్ష పదవీపై ఉన్న అనుమానాలు తొలగిపోయాయి. ఇప్పటి వరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా ఉన్న రామగుండం మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ రాజీనామా ఎట్టకేళకు ఆమోదించింది. టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగిన సొమారపు సత్యనారాయణ ఓటమి తరువాత 2019 జూన్ నెలలో బిజెపిలో చేరగా, ఆ తరువాత నాలుగు నెలలకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా పార్టీ అధిష్టానం నియమించారు. తరువాత అయిదారు నెలల తరువాత సొమారపు సత్యనారాయణ వేసిన జిల్లా కమిటీ ఆమోదించలేదు. ఆ తరువాత చాలా కాలం ఎదురు చూసి తన అధ్యక్ష పదవీకి రాజీనామా చేవారు. చాలా కాలం ఆయన రాజీనామా ఆమోదం తెలుప లేదు. అట్లాగని ఆయన వేసిన కమిటీ ఆమోదించలేదు. చాలా కాలం సందిగ్ధంలో ఉన్న రాజీనామా ఆమోదించి నూతన అధ్యక్షులుగా గోదావరిఖని పట్టణానికి చెందిన బిజెపి మాజీ కార్పొరేటర్, సీనియర్ బిజెపి కార్యకర్త,ఆర్ఎస్ఎస్ సంఘ కార్యకర్త, సంఘ్ పరివార్ కార్యకర్త రావుల రాజేందర్ లాంటి సీనియర్ కార్యకర్తను పార్టీ అధ్యక్షులుగ పార్టీ నియమించడం పట్ల పలువురు బిజెపి సీనియర్ కార్యకర్తలు, పార్టీ శ్రేయోభిలాషులు హర్సం వ్యక్తం చేశారు. పార్టీ ఇక నుంచి అయినా అన్ని వర్గాలను సమన్వయం చేసి ఏకతాటిపై నడిపిస్తుందని అందరూ ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. రావుల రాజేందర్ జిల్లా పార్టీ అధ్యక్షులు నియామకం పట్ల పలు వర్గాల నాయకులు ముఖ్యంగా యువకులు హర్షం వ్యక్తం చేశారు.

## అలవెన్సుల ఫ్రీజ్‌పై తప్పుడు ప్రచారం సరికాదు

- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.
జెబిసిసిఐ 11వ వేజ్‌బోర్డు అలవెన్సుల ఫ్రీజ్‌పై జరుగుతున్న తప్పుడు ప్రచారం సరికాదని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ఒక ప్రకటనలో ఖండించారు. జెబిసిసిఐ తదుపరి 9వ సమావేశం జాప్యానికి ఐఎన్‌టియుసి అంతర్గత పోరుతో కోర్టులో కేసులు కారణమని ఆరోపించారు. 8వ సమావేశం జనవరి 03, 2023న కోల్‌కత్తాలో జరిగిన సమావేశంలో 19శాతం మినిమం గ్యారెంటెడ్ బెన్ ఫిట్, మెమోరండం ఆఫ్ అండర్ స్టాడింగ్ కుదిరిందని, హెచ్ఎంఎస్ నాయకులు అలవెన్సులపై ఫ్రీజ్‌ను కొనసాగించడానికి ఒప్పుకున్నారని అసత్యప్రచారాన్ని చేస్తున్న కొంత మంది నాయకుల ప్రచారాన్ని కార్మికులు నమ్మవద్దని, తప్పుడు ప్రచారం చేస్తున్న కార్మిక నాయకులను కార్మికులు ప్రశ్నించాలని విజ్ఞప్తి చేశారు.

## పాఠశాలలో ఆందోళన చేసిన ఏబివిపి నాయకులు



తంగళపల్లి, ప్రభాతవార్త :
తంగళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ పాఠశాలలో 5వ తరగతి చదువుతన్న నిషాశ్రీ ఫీజు కట్టలేదని బస్సులో పాఠశాలకు వెళ్తున్న సమయంలో రోడ్డుపైన దించడాన్ని, యాజమాన్య నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఎబివిపి రాష్ట్ర హాస్టల్స్ కోకన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ ఈ ఘటన జరిగి 24 గంటలు అవుతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. స్కూల్‌ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఎవరైనా విద్యార్థులను, తల్లిదండ్రులను వేధిస్తే తప్పకుండా తీవ్ర ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ రంజిత్ కుమార్, నాగరాజు, లోపల్లి రాజు, టేకు మధు, తిరుపతి, రాహుల్, వంశీ, శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆపరేషన్ సద్వినియోగం చేసుకోవాలి

వేములవాడ, ప్రభాతవార్త :
వేములవాడ విజేత ఆర్థో హాస్పిటల్‌లో నిర్వహిస్తున్న ఫ్రీ రాడ్ రిమూవల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఆర్థోపెడిక్ డాక్టర్ హరికృష్ణ ఒక ప్రకటనలో కోరారు. క్యాంపులో భాగంగా ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ ఏప్రిల్ నెలలో ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 2వ బైపాస్ రోడ్డులోని హాస్పిటల్‌లో సంప్రదించాలని సూచించారు.

## బాలరాజుకు సన్మానం



చందుర్తి, ప్రభాతవార్త :
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేయగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతపురి బాలు రాజన్న కండువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతపంటి రామస్వామి, మ్యాకల గణేష్, పులి సత్యం,ప్రభాకర్, ఇందూరి మధుపాల్గొన్నారు.

## రెండవ విడత గొర్రెల పంపిణీకి కట్టుదిట్టమైన చర్యలు

- రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, సినిమాటో గ్రఫీ మంత్రి తలసాని

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.
గ్రామాలలో సంపద పెంచే దిశగా సిఎం కెసిఆర్ ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకం రెండవ విడత కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, సినిమాటో గ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి రెండవ విడత గొర్రెల పంపిణీ, కంటి వెలుగు, ఆరోగ్య మహిళా, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58, 59, 76, 118 ప్రభుత్వ జీవోల ప్రకారం చేయాల్సిన క్రమబద్ధీకరణ, పోడు భూములపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, అ దనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కుమార్ దీపక్‌లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. 3.38లక్షల లబ్ధిదారులకు గొర్రెల యూనిట్ల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. గొర్రెల యూనిట్ వ్యయం 1.25లక్షల నుంచి 1.75లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. ప్రతి జిల్లాలో గొర్రెల పంపిణీకి రవాణా టెండర్లు చేపట్టాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్లకు మంత్రి సూచించారు. ప్రతి గొర్రెకు బీమా సౌకర్యం, జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. కంటి వెలుగు కింద 97లక్షల మందికి కంటి పరీక్షల నిర్వహణ చేపట్టామని తెలిపారు.

# ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం దుర్మార్గం

**- భారత్ జోడో యాత్రతో బిజెపికి ఓటమి భయం పట్టుకుంది**
**- మండల కాంగ్రెస్ ఇంచార్జి రంగు వెంకటేశ్‌గౌడ్**

తంగళపల్లి, ప్రభాతవార్త :
ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బిజెపి పార్టీ కక్షసాధింపు చర్యలకు పూనుకుంటుందని తంగళపల్లి మండల కాంగ్రెస్ ఇంచార్జి రంగు వెంకటేష్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అధాని ఆస్తుల పెంపుకు మద్దతుగానే మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అన్యాయాన్ని ప్రశ్నించే గొంతుకలను నొక్కివేసే కార్యక్రమాలను బిజెపి ప్రభుత్వం చేస్తుందని ఆగ్రహించారు. అందుకోసమే రాహుల్ గాంధీపై కక్షసాధింపు చర్యలకు మోడీ సర్కార్ పాల్పడుతోందంటూ మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్తులను అమ్ముకుంటున్న ప్రభుత్వం మీది కాదా అని ప్రశ్నించారు. అసలు దొంగలను వదిలిపెట్టి అమాయకులను ఇబ్బందిపెట్టడం బిజెపి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని అన్నారు. తమ ఉనికి కోల్పోతున్నామని ఆందోళనలో బిజెపి సర్కార్ అడ్డదారులు తొక్కుతుందని ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీపై జరిగిన కక్షసాధింపు చర్యలను ప్రజలకు వివరిస్తూ ప్రాజస్వామ్య బద్ధంగా పోరాడతామని వెల్లడించారు. రాబోయే కాలంలో భాజాపా పార్టీకి దేశ ప్రజలు తగిన



బుద్ధిచెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుగ్గిళ్ల శ్రీకాంత్‌గౌడ్, కటకం రాజశేఖర్, సుద్దాల శ్రీనివాస్‌గౌడ్, గడ్డం మధుకర్, రవీందర్‌గౌడ్, గుగ్గిళ్ల భరత్‌గౌడ్, నేరెళ్ల నర్సింగంగౌడ్, బాలసాని శ్రీనివాస్‌గౌడ్, ఏడుముల భూపాల్‌రెడ్డి, బాలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- జడ్పిటిసి కొమిరిశెట్టి విజయ**

గంభీరావుపేట, ప్రభాతవార్త :
ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా పదిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జడ్పిటిసి కొమిరిశెట్టి విజయ పిలుపునిచ్చారు. శనివారం గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గిఫ్ట్ ఏ స్మైల్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర మంత్రి కేటీఆర్ చొరవతో పరీక్షలు రాసే విద్యార్థులకు నాలుగు పెన్నులు ఒక ప్యాడ్,



స్కేల్ రబ్బర్ షార్ప్‌నర్ తదితర పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలు సాధిస్తూ ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించాలనికోరారు. మంచి ఫలితాలతో రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమం ద్వారా సేవ అందించడం అదృష్టమన్నారు. విద్యార్థులకు చేయూతనం దించిన మంత్రికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోయన్నగారి నారాయణ, గ్రామ సర్పంచ్ సిరిగిరి లక్ష్మి, జగదాంబ తండా సర్పంచ్ బాల్య నాయక్, ఎంపిటిసి కవిత, టిఆర్ఎస్ మండల గ్రామశాఖ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్, కొలనూరు వేణు, నాయకులు హనుమంత్‌రెడ్డి, కొమిరిశెట్టి లక్ష్మణ్, నాయకులు రాజు, గడ్డమీది శ్రీకాంత్‌రెడ్డి, రాజిరెడ్డి కోల వెంకటేశం, గణేష్‌లతో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే

**- మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులపై చర్యలు**
**- డీఎస్పీ నాగేంద్రచారి**



వేములవాడ, ప్రభాతవార్త :
మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడితే చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారని డిఎస్పీ నాగేంద్రచారి అన్నారు. మొదటిసారి పట్టుబడితే కౌన్సిలింగ్ ఇస్తామని, రెండోసారి పట్టుబడితే జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు. వేములవాడ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లకు తక్కువగా ఉండి వాహనాలు నడిపినా, లైసెన్స్ లేకపోయినా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ఎదుటివారి ప్రాణాలు పోవడానికి కారణమైతే క్రిమినల్ కేసు నమోదవుతుందని, దాదాపుగా హత్యకేసు నమోదవుతుందని తేల్చి చెప్పారు. ఆటోలో నలుగురు ఎక్కాల్సి ఉండగా 10-15 మందిని ఎక్కిస్తున్నారని, ఇద్దరు ఎక్కాల్సిన టూ వీలర్‌పై పిల్లలతో కలిసి నలుగురు ఎక్కుతున్నారని, దీనివల్ల ప్రమాదం జరిగినప్పుడు కుటుంబమే నష్టపోవాల్సి వస్తుందన్నారు. నెంబర్ ప్లేట్‌లేని వాహనాలను సీజ్ చేస్తామని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, స్పీడ్ లేజర్ గన్ ద్వారా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇస్తే నడిపిన వారిపై, వాహనం ఇచ్చిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ వెంకటేష్ ఉన్నారు.

# పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

చందుర్తి, ప్రభాతవార్త :
ఈ నెల 3వ తేదీ నుండి 11వ తేదీ వరకు చందుర్తిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు పరీక్షల చీఫ్ సూపరిండెంట్ అంబటి శంకర్ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ పాఠశాలలో ఇన్విజిలేటర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షల కేంద్రంలో సుమారు 201 మంది విద్యార్థులు మండలం లోని వివిధ పాఠశాలలు విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని వారికి కావాల్సిన తరగతి గదులు, డెస్కులు తాగునీటి వసతిని, వైద్య సదుపాయాన్ని ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ప్రతిరోజు ఉదయం 8.30 నిమిషాలకు పరీక్షా కేంద్రానికి హాల్ టికెట్లతో హాజరు కావాలని అదేవిధంగా ఎలక్ట్రానిక్ పరికరాలు కానీ ఏ ఇతర అను మానిత వస్తువులు వారి వెంట తీసుకురావద్దని కోరారు. పరీక్షా కేంద్రం చుట్టు పరీక్ష ముగిసేంత వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్‌మెంటల్ అధికారి మోహన్, ఇన్విజిలేటర్స్ కట్కూరి ముఖేష్, వంగ తిరుపతి, కోరెపు శ్రీనివాస్, బానోత్ రాజు, ములుకుంట్ల శ్రీనివాస్, కైర లింగయ్య, మధుసూదన్, చంద్రకళ, స్వరాజ్యలక్ష్మి, హరిష్మా పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్‌లో పిల్లలకు పౌష్టికాహారం అందజేత

వేములవాడ, ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కరి నాగలక్ష్మి వేములవాడ పట్టణం బద్దిపోచమ్మ వీధిలోని అంగన్వాడీ సెంటర్‌ను శనివారం సందర్శించి పిల్లలకు పౌష్టికాహారం అందజేశారు. బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రవాసి తెలంగాణ కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్లజిల్లాకు ప్రత్యేక అతిథిగా విచ్చేసిన వారు అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. అనంతరం స్థానిక బిజెపి కార్యాలయంలో సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు బర్కం వెంకటలక్ష్మి, అనసూయ, ద్వారకా శ్రీదేవి, రేగుల రేణుక, రాధిక, రజిత, పద్మ, భవిత, పద్మ, సత్తమ్మ, మహేశ్వరి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్లు పెన్నుల పంపిణీ



ముస్తాబాద్, ప్రభాతవార్త :
మండలంలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు 507 మందికి గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పరీక్షా ప్యాడ్లు, పెన్నులు బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. విద్యార్థులందరూ పరీక్షలు బాగా రాయాలని ఈ సందర్భంగా నాయకులు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి గుండం నర్సయ్య, మండల రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, సర్పంచ్ గాండ్ల సుమతి, ఉపసర్పంచ్ వేముల రవీందర్‌గౌడ్, బొంపెల్లి సురేందర్‌రావు, పారిపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఫైలేరియా రాపిడ్ టెస్టు పరీక్షలు



గంభీరావుపేట, ప్రభాతవార్త :
గంభీరావుపేట మండలం దమ్మన్నపేట మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు ట్రాన్స్ మిషన్ అసైన్మెంట్ సర్వేలో భాగంగా శనివారం ఫైలేరియా రాపిడ్ టెస్ట్ పరీక్షలు నిర్వహించారు. పాఠశాలలోని ఆరు సంవత్సరాల నుండి 8 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు వేణుగోపాల్‌రెడ్డి, రమేష్, సూపర్‌వైజర్ ఫయాజ్, ల్యాబ్ టెక్నీషియన్ సతీష్‌లతో పాటు ఏఎన్ఎంలు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పెన్నుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త :



పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు గిఫ్ట్ ఏ స్మైల్ ఫౌండేషన్ కింద గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ క్యాంపస్‌లోని జిల్లా పరిషత్ బాలుర బాలికల ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులకు శనివారం ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. మంత్రి కేటీఆర్ సౌజన్యంతో ఆయా పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగరాజుగౌడ్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు వెంకటి, నాయకులు పాపగారి శ్రీనివాస్, బాల్ కిషన్‌రావు, ఆనందం, ఎగదండి స్వామి, ధనరాజ్, ప్రధానోపాధ్యాయులు గంగారాం, బాల ఎల్లయ్యలతో పాటు పలువురు నాయకులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారానికి సర్వే బృందాలు

### సమస్యలు గుర్తించేందుకు దత్తత గ్రామాల ఎంపిక

### -- అధికారులతో విద్యుత్ లైన్ల తనిఖీలు

### -- జగిత్యాల జిల్లా విద్యుత్ ఎస్ఈ సత్యనారాయణ



మల్యాల, ప్రభాత వార్త:

గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకుగాను జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన గ్రామాలను దత్తత తీసుకుని ఆయా గ్రామాలలో ప్రత్యేక విద్యుత్ అధికారుల బృందాలతో విద్యుత్ లైన్‌లో తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా విద్యుత్ సూపరిండెంట్ సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన మల్యాల మండలంలో దత్తత గ్రామాలైన ముత్యంపేట తక్కలపల్లిలో విద్యుత్ అధికారులు చేపట్టిన లైన్‌ల తనిఖీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... జగిత్యాల జిల్లా పరిధిలోని విద్యుత్ సబ్ డివిజన్‌ల వారీగా మొత్తం 46 గ్రామాలను దత్తత తీసుకున్నట్లు ఆయా గ్రామాలకు, అధికారులకు లైన్ల పరిశీలన, పూర్తిస్థాయి మెరుగైన అభివృద్ధి సరఫరాకు చేపట్టే చర్యలపై నివేదికలు తయారు చేస్తారన్నారు. అంతేకాకుండా సంబంధిత అధికారి స్థాయిలో ఉండే పనులను వెనువెంటనే రెక్టిపై చేయడం జరుగుతుందని, సంస్థ పై ఆధారపడిన పనులను కూడా గుర్తించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గ్రామాలలో వంగిపోయిన స్తంభాలు, లూస్ లైన్లు, ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ల గద్దెలు, మిడిల్ పోల్స్‌వంటి సమస్యలు గుర్తించడం జరుగుతుందన్నారు. కాగా దత్తత గ్రామాల్లో ఆగిపోయిన మీటర్లు, సపోర్టు వైర్లు ఇతర పనులను వెనువెంటనే పూర్తి మెరుగైన విద్యుత్ సరఫరా అందించి ప్రమాదాల నివారణలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో నెలకొన్న సమస్యలను పూర్తిస్థాయిలో విశ్లేషించి వాటిని నివేదిక ఆధారంగా శాశ్వతంగా చర్యలు చేపట్టేందుకు వీలుంటుందని ఎస్ఈ సత్యనారాయణ అన్నారు. కాగా సంస్థ ద్వారా చేపట్టే పనులకు నివేదికలు పంపించి నిధులు రాగానే పనులను వెంటనే పూర్తి చేసే అవకాశం ఉందని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏడిఈ సివిల్ అనూప్ కుమార్, మల్యాల కమలేశ్వర్, సర్పంచులు తిరుపతి రెడ్డి, కుమారస్వామితో పాటు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# అట్రాసిటీ పై ఏసిపి విచారణ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం చల్లూరు గ్రామంలో శనివారం ఏసిపి కె. వెంకట్ రెడ్డి అట్రాసిటీ పై బహిరంగ విచారణ జరిపారు. చల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి కట్ల మల్లిఖార్జున్ అదే గ్రామానికి చెందిన ఎలుకపల్లి నగేష్ ను గత 4 రోజుల క్రితం కులం పేరుతో దూషించినందున బాధితుని ఫిర్యాదు మేరకు సాక్షుల వాంగ్మూలం మేరకు కార్యదర్శి పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ విచారణలో ఎస్ఐ శేఖర్ రెడ్డి తో పాటు సర్పంచ్ జ్యోతి రమేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి విజయవంతానికి అధికారుల నియామకం

### జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 4 నుండి 6 వరకు జరిగే చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు, హనుమాన్ దీక్ష స్వాములకు ఎటువంటి లోటు లేకుండా సౌకర్యాల కల్పనకు జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు మూడు రోజుల పాటు జరిగే చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా వచ్చే భక్తులకు జయంతి నిర్వహణలో ఎటువంటి లోటు లేకుండా అధికారులు ఎప్పటి కప్పుడు సమన్వయంతో విజయవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా రద్దీగా ఉండే కోనేరు, అన్నదాన సత్రం, కేశఖండనం, పార్కింగ్ సానా గెస్ట్ హౌస్, ఈవో కార్యాలయం, పెద్ద సిబ్బంది క్యాంపు, భక్తులకు చలివేంద్రాలు, దీక్ష మండపం, బేతాళ స్వామి ఆలయం దర్శనం ద్వారా వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఆలయం మొత్తం మీద 12 చోట్ల మండల స్థాయి అధికారుల నిర్వహణ బాధ్యతలు అప్పగించగా, జిల్లాస్థాయి అధికారులకు వీరిపై పర్యవేక్షణ అధికారిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.



# కారు, బైక్ , ఆటో ఢీ...

### - పలువురికి గాయాలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలోని వైన్స్‌షాప్ ఎదుట ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వస్తున్న కారు, బైక్‌ను ఢీకొని ముందున్న మహిళను అలాగే పారి ౦ంగ్‌లోఉన్న ఆటోను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రులను ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# టిఎస్పీఎస్సీ ని రద్దు చేసి సిబిఐ చేత విచారణకు డిమాండ్

మల్యాల, ప్రభాత వార్త:

అవినీతి అక్రమాలకు కేంద్రమైన టిఎస్పీఎస్సీ కమిటిని వెంటనే రద్దు చేసి పేపర్ లీకేజీ కి పాల్పడ్డ వారి మీద సిబిఐ చేత దర్యాప్తు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ మంద రవీందర్ డిమాండ్ చేశారు. శనివారం మల్యాల మండల కేంద్రంలో బిఎస్పీ ఆధ్వర్యంలో రిలే నిరహర దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పేపర్ లీక్ పై సిఎం మాట్లాడకపోవడం 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలకు అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఉద్యోగులకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు 50 వేల చొప్పున పరిహారం ఇవ్వాలని, కేసును సిబిఐ కి అప్పగించి బాధ్యతలు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయం జరిగేంత వరకు నిరుద్యోగుల తరపున బిఎస్పీ ఆధ్వర్యంలో ఎంతటి పోరాటికైన వెనుకాడేది లేదని ఆయన అన్నారు. కాగా మండల బిఎస్పీ అధ్యక్షులు మునుగూరు నివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క రాజయ్య, మండల అధ్యక్షులు ముప్పరపు రామస్వామి, అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు అశోక్, దేవయ్య, తడగొండ దేవయ్య సంఘీభావం తెలిపారు.



# విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త



: చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో మదన్‌రావు ఆర్థికసాయంతో పరీక్షా సమాగ్రిని శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఉన్నత ఆశయంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు బొడ్డు కృష్ణ, లోకోజు సతీష్, పాటి సుధాకర్, కొడగంటి గంగాధర్, గొల్లపెల్లి సాయికృష్ణ, మూడపల్లి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడులు పంపిణీ

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో మహాత్మా గాంధీ కస్తూర్బా పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, పెన్నులు మొదలగు సామాగ్రిని రామంచ రాజమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు రామంచ అనిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామంచ రాజమ్మ 2వ వర్థంతి సందర్భంగా కస్తూర్బా గాంధీలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, పెన్నులు ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, రామంచ అనిల్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఓ మాధవి మాట్లాడుతూ...... రామంచ రాజమ్మ జ్ఞాపకార్థంగా పదవ తరగతి విద్యార్థులకు గత సంవత్సరంతో పాటు ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, పెన్నులు, మొదలగు సామాగ్రి అందజేసిన వారి కుమారుడైన రామంచ అనిల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, ఎస్ఓ మాధవి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# సిఎంఆర్ఎఫ్ తో పేదలకు ఆర్థిక భరోసా

## 1286 దరఖాస్తులకు గాను 672 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

## -- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త: హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 1286 మంది పేద ప్రజలు వివిధ ప్రైవేటు హాస్పటల్ లో చేరి చికిత్స పొందిన బాధిత లబ్ధిదారులకు ఆయన శాసన మండలి సభ్యునిగా అయిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గంలో మొత్తం 1286 మంది లబ్ధిదారులు దరఖాస్తులు పంపగా ఇప్పటి వరకు 672 మంది లబ్ధిదారులకు చెక్కుల రూపంలోను, ఎల్ఓసిల రూపంలో రూ. 2 కోట్ల 17 లక్షల 20 వేలు (2,17,20,000) బాధిత లబ్ధిదారులకు అందజేశారు. సిఎం కేసీఆర్ కు రుణపడి ఉంటామని ఆయన తెలిపారు. పేద ప్రజల వారు ప్రైవేటు ఆసుపత్రిల్లో చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని అలాంటి వారికి సిఎంఆర్ఎఫ్ ఎంతో కొంత ఆర్థిక వెసులుబాటు కలిపిస్తుందని, సిఎం కేసీఆర్ విశాల హృదయంతో సిఎం సహాయనిధి ఉదారంగా నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. పేద ప్రజలకు అండగా



నిలుస్తున్న సిఎం కేసీఆర్ కు, టిఆర్ఎస్ పార్టీకి ఎల్లప్పుడూ అండగా నిలవాలని ఆయన నియోజకవర్గ ప్రజలను కోరారు.

# మున్సిపల్ ఉద్యోగి ఉషయ్య సేవలు మరువలేనివి

## -- ఉద్యోగ విరమణ సన్మాన సభలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి

జమ్మికుంట, ప్రభాత వార్త: మున్సి పాలిటీ ఉద్యోగి మైన ఉషయ్య జమ్మికుంట మున్సి పాలిటీకి చేసిన సేవలు మరువలేనివని మున్సి పల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట మున్సి పాలిటీలో ఎన్నో ఏళ్ళుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన మున్సి పల్ ఉద్యోగి మైన ఉషయ్య శనివారం ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా పదవి విరమణ సన్మాన సభ కార్యక్రమంలో మున్సి పల్ ఉద్యోగి ఉషయ్య దంపతులను మున్సి పల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, మున్సి పల్ కౌన్సి లర్లతో కలిసి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సి పల్ చైర్మన్ మాట్లాడుతూ..... విధి నిర్వహణలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని ఆయన అన్నారు. అంకిత భావంతో పనిచేసిన ఉద్యోగికి మాత్రమే గుర్తింపు ఉంటుందని అన్నారు. ఆయనసేవలు మరువలేనివని తోటి ఉద్యోగులతో ఎంతో కలివిడిగా ఉండే వ్యక్తి అని తెలిపారు. విధి నిర్వహణలో అంకిత భావంతో ఆయన చేసిన



సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సి లర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ని పార్లమెంట్ నుండి బహిష్కరించడం పిరికిపందల చర్య

## కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న

జమ్మికుంట, ప్రభాత వార్త: భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని, ప్రజా స్వామ్యాన్ని అణచి వేస్తుందని కుట్రపూరితంగా రాహుల్ గాంధీని పార్లమెంట్ నుంచి బహిష్కరించడం పిరికి పందల చర్యల అని కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న అన్నారు. దాదాపు తొమ్మిదేళ్ల బిజెపి పాలనలో అటు న్యాయవ్యవస్థ ఇటు పార్లమెంట్ వ్యవస్థ రెండు వ్యవస్థలను వాళ్ళ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. ఆదాని వ్యవహారాన్ని గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నాటి నుండి నరేంద్ర మోడీకి, ఆదానికి మధ్య ఉన్న సాన్నిహిత్యాన్ని, ఆర్థిక, వ్యాపారం, వాణిజ్య సంబంధాలను ఆధారాలతో సహ ఫోటో క్లిప్పింగులను, వీడియో క్లిప్పింగ్ లతో సహ బయట పెట్టిన రాహుల్ గాంధీ ప్రసంగాన్ని పార్లమెంట్ రికార్డుల్లో లేకుండా చేయడమే కాకుండా 24 గంటల్లో స్టే విధించబడి ఉన్న సూరత్ కోర్టు కేసు రీ ఓపెన్ చేసి రాహుల్ గాంధీ పై వేటు పడేలా చేశారన్నారు. కోర్టు తీర్పు పై హైకోర్టులో అప్పీల్ కు అవకాశం ఇస్తూ 30 రోజులలో గడువు ఇచ్చినప్పటికి న్యాయ వ్యవస్థ విలువలను కాలరాస్తూ పార్లమెంటరీ వ్యవస్థ భాగస్వామ్యమై కేవలం 24 గంటలు గడిచే లోపు రాహుల్ గాంధీకి లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ స్పీకర్ గెజిట్ జారీ చేయడం, 48 గంటలు దాటక



ముందే అధికార నివాసం ఖాళీ చేయాలని పార్లమెంట్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు ఇవ్వడం వెనుక ఏ విధంగా న్యాయ వ్యవస్థను తప్పుదారి పట్టించారో స్పష్టమవుతుందని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేసిన పాదయాత్ర విజయవంతం కావడంతో దేశ ప్రజలలో రాహుల్ గాంధీకి ప్రజల నుంచి వచ్చిన అనూహ్య స్పందన, ఆదరణను జీర్ణించుకోలేక, సహించలేక ఇలాంటి కుట్ర పూరితంగా కక్ష సాధింపు చర్యలకు మోదీ బిజెపి ప్రభుత్వం పాల్పడుతుందని, ఇప్పటికైనా అన్ని వెనుకకు తీసుకుని బేషరతుగా రాహుల్ గాంధీకి మోదీ బిజెపి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

## సంకల్ప సత్యగ్రహ దీక్షలో అరుదైన సన్నివేశం

జమ్మికుంట, ప్రభాత వార్త: డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట రాహుల్ గాంధీకి మద్దతుగా చేపట్టిన సంకల్ప సత్యగ్రహ దీక్షలో అరుదైన సన్నివేశం కనిపించింది. దీక్షలో పాల్గొన్న పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ మాతృత్వం చాటుకున్నారు. తన 8 నెలల పసిపాపను ఎర్రటి మండుటెండలో దీక్ష మధ్యలోనే కూర్చోబెట్టుకుని దీక్షలో పాల్గొన్న సన్నివేశం నాయకులను, కార్యకర్తలను ఆకట్టుకుని అబ్బురపరిచింది. పార్టీ కోసం




కష్టపడుతున్న దృశ్యాన్ని చూసి నాయకులు, కార్యకర్తలు అమ్మ.... నీకు వందనం అంటూ ప్రశంసల వర్షం కురిపించారు.

## చాకుంటలో పౌరహక్కుల దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిధిలోని చాకుంట గ్రామంలో అంబెద్కర్ సంఘ భవనంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శనివారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంపిపి చిలుక రవీందర్ ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. అనాదిగా వస్తున్న అంటరానితనాన్ని రూపుమాపడానికి, దళితుల హక్కులను తెలియజేయడానికి గ్రామంలో ప్రతి ఒక్కరూ సోదరబావంతో ఉండేందుకు, ఈ పౌరహక్కుల దినోత్సవం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్ది శంకర్, ఎంపిటిసి గోపు మంగ నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ భూపాల్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ త్రిపాల్ సింగ్, ఎఎస్సై జవ్వాజి రాజయ్య, మాజీ ఎంపిటిసి రాజయ్య, అంబెద్కర్ సంఘం మండల బాద్యులు పెద్ది శ్రీనివాస్, గ్రామ బాద్యులు అనిల్, అంగన్వాడి వర్కర్లు, ఆశ సిబ్బంది పంచాయితి కార్యదర్శి భవాని, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.




## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్శాఖ ఎ.ఇ. భూమయ్య తెలిపారు. ఈమేరకు చొప్పదండి పట్టణంలో ఉదయం 8 గంటలనుండి మద్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలోఅంతరాయం ఉంటుందని అన్నారు. విద్యుత్ మరమ్మత్తుల వల్ల అంతరాయం కలుగుతుందని, ప్రజలు వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

## బలగం చిత్రప్రదర్శన

చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలోని స్థానిక పోస్టాఫీస్ సమీపంలో గల హనుమాన్ దేవాలయం మైదానంలో బలగం చిత్రంను ప్రదర్శించారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని 8వ వార్డు కౌన్సి లర్ రాజన్నల ప్రణీత రాజు ఆద్వర్యంలో చిత్ర ప్రదర్శన నిర్వహించారు. తెలంగాణ యాసతో బాషాతో తెలంగాణ నటినటులతో సమాజానికి మంచి నైతిక విలువలునిచ్చే సమాజంలో మార్పును తీసుకువచ్చే చిత్రమే ఈ బలగం సినిమా అని వారు పేర్కొన్నారు. సినిమాలో ఉన్న మంచి మానవత విలువలు నేటి తరానికి, నేటి యువతకు అందించాలనే సంకల్పంతో ఈ చిత్ర ప్రదర్శనను నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రజలు ఈ చిత్రాన్ని చూసి కన్నీటి పర్యంతం అయ్యి, మానవత విలువలను తెల్సుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సి లర్ రాజన్నల ప్రణీత రాజులను పలువురు అభినందించారు.

## త్వరలో అంబేద్కర్ సంఘం నూతన కమిటి నియామకం

రామడుగు ప్రభాతవార్త: డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పీడిత వర్గాల ప్రజల కోసం బి.సి., ఎస్.సి., ఎస్.టి. మైనార్టీల అభివృద్ధి కొరకు తెలంగాణ అంబేద్కర్ సంఘం అండగా ఉంటుందని అధ్యక్షులు వర్లపల్లి మహేష్ పేర్కొన్నారు. గతంలో ఉన్న పాత కమిటీలను రద్దు చేస్తున్నామని రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలో నూతన కమిటీలను గ్రామ శాఖ అధ్యక్షులను నియమిస్తామని మహేష్ పేర్కొన్నారు.

## విధి నిర్వహణలో ఆగిన ఊపిరి

తిమ్మాపూర్, ప్రభాత వార్త: కరీంనగర్ కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూర్ కు చెందిన ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ దాసం ప్రభాకర్ విధి నిర్వహణలో శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందాడు. సిద్దిపేటలో విధులు నిర్వహిస్తున్న ప్రభాకర్ రోజువారి లాగానే శుక్రవారం విధులకు హాజరయ్యారు. అర్ధరాత్రి వరకు విధి నిర్వహణలో ఉన్నారు. ఈక్రమంలో ఒక్కసారిగా ఛాతిలో నొప్పిగా



అనిపించడంతో వెంటనే సహచరులకు తెలిపాడు. స్పందించిన సహచరులు వెంటనే సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. సహచరుడు మృతితో సిద్దిపేట ఎక్సైజ్ ఠాణాలో విషాదం నెలకొంది. ప్రభాకర్ మృతితో సహచరులు కన్నీటి పర్యంతం అయ్యారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుందాం..

## మహనీయుల జీవిత చరిత్రలను భావితరాలకు తెలియజేద్దాం : మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్, ప్రభాతవార్త :**
ఖభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుందామని, ఉత్సవాలను పండుగలా జరుపుకునేందుకు సంఘాలన్నీ సహకరించాలని రాష్ట్ర బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులు, అంబేద్కర్ సంఘాల, దళిత సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఏప్రిల్ నెల 5వ తేదీన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి, 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ దళితుల అభ్యున్నతి కోసమే కాకుండా వారు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పని చేసిన మహనీయులని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కు వల్లనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తు చేశారు. భావితరాలకు ఈ మహనీయుల జీవిత చరిత్ర తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. వారు చూపిన దారి మన అందరికీ అనుసరణీయమని తెలిపారు. దళితులకు జరిగే అన్యాయంపై మాత్రమే చర్చ జరగాలన్నారు. ఎండల తీవ్రత పెరుగుతున్నందున ఉత్సవాలను ఉదయమే ప్రారంభించుకోవాలన్నారు. ఉత్సవ వేదికల వద్ద షామియానాలు, త్రాగునీరు, సరిపడా కూలర్లను ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు సజావుగా జరిగేలా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

# వంద శాతం బొగ్గు ఉత్పత్తి సాధించి రికార్డును సృష్టించిన ఆర్జీ 2

**- ఉత్పత్తి వివరాలను వెల్లడించిన జిఎం ఎ.మనోహర్**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**
2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను వంద శాతం బొగ్గు ఉత్పత్తి సాధించి సింగరేణి ఆర్జీ 2 ఏరియా రికార్డు సృష్టించిందని జిఎం ఎ.మనోహర్ అన్నారు. శనివారం జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 85,00,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 85,08,524 టన్నుల బొగ్గు ఉత్పత్తిని తీసి 100శాతం సాధించిందని తెలిపారు. ఇప్పటి వరకు ఆర్జీ 2 డివిజన్ ఏర్పాటు అయిన నాటి నుంచి నేటి వరకు ఇదే రికార్డు బొగ్గు ఉత్పత్తని తెలిపారు. ఇంత స్థాయిలో బొగ్గు ఉత్పత్తి సాధించడానికి కృషి చేసిన అధికారులకు, కార్మికులకు జిఎం ప్రత్యేక అభినందనలు తెలిపారు. మార్చి మాసానికి 86శాతం బొగ్గు ఉత్పత్తి సాధించిందని తెలిపారు. ఓబి వెలికి తీత 5,54,59,000 క్యూబిక్ మీటర్లకు గాను 4,85,01,368 క్యూబిక్ మీటర్లతో 87శాతం ఓబి వెలికి తీయడం జరిగిందని, ఓసిపి 3 సిహెచ్‌పి నుంచి 85,31,092 న్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. ఓసిపిలకు ధీటుగా వకీలుపల్లి గని కూడా 100శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినందుకు గని ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, వకీలుపల్లి గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్ తదితరులున్నారు.

# భారీగా పెరిగిన పోస్ట్ ఆఫీస్ వడ్డీ రేట్లు

**- పెద్దపల్లి పోస్టల్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్**



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
ఆర్థిక రంగంలో వడ్డీ రేట్ల పెరుగుదల పరిణామాలు చిన్న పొదుపు దార్లకు మేలు చేకూర్చుతున్నాయని, భారీగా పెరిగిన పోస్ట్ ఆఫీస్ వడ్డీ రేట్లు పెద్దపల్లి పోస్టల్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2023 ఏప్రిల్ త్రైమాసికానికి సంబంధించి పలు పోస్టల్ పథకాలపై వడ్డీ రేట్లను 0.1శాతం నుంచి 0.7శాతం వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. నేషనల్ సేవింగ్ సర్టిఫికేట్‌పై 7శాతం నుంచి 7.7 శాతానికి, సుకన్య సమృద్ధి ఖాతాలపై 7.6 శాతం నుంచి 8 శాతానికి, సీనియర్ సిటిజెన్ సేవింగ్స్ స్కీంపై 8శాతం నుంచి 8.2శాతానికి, కిసాన్ వికాస్ పత్రపై 7.2శాతం నుంచి 7.5శాతానికి, రికరింగ్ డిపాజిట్లపై 5.8శాతం నుంచి 6.2శాతానికి, ఒక ఏడాది ఫిక్స్ డిపాజిట్‌పై 6.6శాతం నుంచి 6.8శాతానికి, రెండేళ్ల ఫిక్స్ డిపాజిట్‌పై 6.8శాతం నుంచి 6.9శాతానికి, మూడేళ్ల పిక్స్ డిపాజిట్‌పై 6.7శాతం నుంచి 7శాతానికి, ఆయిదేళ్ల పిక్స్ డిపాజిట్‌పై 7శాతం నుంచి 7.5శాతానికి, నెలవారీ ఆదాయ పథకంపై 7.1శాతం నుంచి 7.4శాతానికి, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకంపై 7.1శాతం, సేవింగ్స్‌పై అన్ని బ్యాంకుల కంటే అతి ఎక్కువగా 4శాతం వడ్డీలను అందిస్తున్నామని తెలిపారు. ఈ సదావకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని, ప్రత్యేక డ్రైవ్‌ల ద్వారా కొత్త ఖాతాల ప్రారంభం, పాత సేవింగ్స్ ఖాతాల పునరుద్ధరణకు ఏప్రిల్ 01 నుంచి 30 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

# ఉస్మానియా నుంచి డాక్టరేట్ పొందిన ముత్తారం తెలుగు ఉపాధ్యాయుడు



**ముత్తారం, ప్రభాతవార్త.**
ముత్తారం మండల కేంద్రంలోని జడ్పి హెచ్‌ఎస్‌లో విధులు నిర్వహిస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు భోజనపల్లి లక్ష్మణ్ కుమార్ హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టాను సాధించారు. వరంగల్ జిల్లా వచన కవితా పరిణామం ఒక పరిశీలన అనే అంశంపై ప్రముఖ సాహితీ వేత్త, తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు, నంది అవార్డు గ్రహిత డాక్టర్ నందిని సిధారెడ్డి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసి, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి తన సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించినందుకు లక్ష్మణ్ కుమార్‌కు డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది. సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.హైమావతి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# అనుమతులు లేని లే అవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దు

**- అక్రమ లే అవుట్‌లు వేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**- రిజిస్ట్రేషన్ల, రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**



**సిరిసిల్ల, ప్రభాతవార్త :**
జిల్లాలోని అనుమతులు లేని లే అవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి రిజిస్ట్రేషన్ అధికారులు, తహసీల్దార్‌లకు సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ మినీ మీటింగన హాల్‌లో జిల్లాలో అనుమతులు లేని లే అవుట్ ప్లాట్లపై తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ రిజిస్ట్రేషన్, రెవెన్యూ, పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో పలుచోట్ల ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండానే లే అవుట్ ప్లాట్లు చేసూనత క్రయ విక్రయాలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని కలెక్టర్ చెప్పారు. ఫలితంగా తెలిసో..తెలియకో కొద్ది మంది వ్యక్తులు జిల్లాలో అనుమతుల్లేని లే అవుట్లలో ప్లాట్లను కొని మోసపోతున్నారని అన్నారు. అనుమతులు లేని లే అవుట్లలో మౌలిక సదుపాయాల కల్పన ప్రభుత్వానికి భారంగా మారుతుందన్నారు. ముందస్తు అనుమతులు లేకుండా లే అవుట్ వేసినట్లు గుర్తిస్తే ఎంపివోలు సంబంధిత హద్దు రాళ్ల తొలగించాలని ఆదేశించారు. లే అవుట్ వద్ద ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి వీటికి అనుమతులు లేవంటూ తెలుపుతూ పెద్ద అక్షరాలతో రాసి ప్రజలకు తెలిసేలా చేయాలన్నారు. అనుమతులు లేకుండా లే అవుట్‌లు వేసి నిబంధనలు అతిక్రమించిన డెవలపర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఎన్.ఖీమ్యానాయక్, ఆర్డీవో పవన్ కుమార్, డిపివో రవీందర్, తహసీల్దార్లు, రిజిస్ట్రార్లు, ఎంపివోలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ గద్దెదించుతుంది

**వీణవంక, ప్రభాత వార్త:**
రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు చేసిన బిజెపి ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గద్దె దించడం ఖాయమన్నారు. శనివారం వీణవంక మండల కేంద్రంలో రాహుల్ సభ్యత్వం రద్దు పై జిల్లా పార్టీ పిలుపు మేరకు విలేకరుల సమావేశం జరిగింది. దీనికి మండల ఇంచార్జీలు వన్నె రాజమల్లయ్య, కాల్వల రామచంద్రం, మండల కార్యనిర్వహక అధ్యక్షులు హుస్సేన్‌లు మాట్లాడుతూ... భారత్ జోడో యాత్ర కార్యక్రమం చేపట్టి లక్షలాది మందిని కలిసి కష్టసుఖాలు తెలుసుకుని నేను అండగా ఉన్నానని భరోసా ఇచ్చి 2024 అధికారంలోకి వస్తుందని, కర్ణాటక లో మాట్లాడిన ప్రసంగాన్ని మోడీ, అమిత్ షా కుట్ర పన్నారని, త్వరలోనే కుట్రను భగ్నం చేస్తామని హెచ్చరించారు. మోదీ తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదని, దేశ ప్రజల కోసం అనేక చట్టాలను తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తించుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు రాజిరెడ్డి, కొమురయ్య, జయపాల్ రెడ్డి, పైడి కుమార్, సంపత్, రాజయ్య, సలీం, ఉపేందర్ రెడ్డి, యాదగిరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

